# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక:83 శనివారం 13 మే 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# రైతన్నలందరికీ చుక్కల భూములపై పూర్తి హక్కు

**ప్రజా తపన ,నెల్లూరు**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావలి కి వరాల జల్లు కురిపించారు. 5 కోట్ల రూపాయల తో కావలి చెరువును రిజర్వాయర్ గా మార్చుట కొసం నిధులు మంజూరు చేస్తాం. 8 వేల ఎకరాలు డెల్టా గా మార్చే సంగం బ్యారేజి నుండి లింక్ కేనల కోసం 20 కోట్లు రూపాయలు మంజూరు చేస్తాం. కావలి లో ట్రంక్ రోడ్డు కోసం 56 కోట్లు మంజూరు అయ్యాయి. అదనం గా మరో 14 కోట్లు అవసరం అవుతాయి అని చెప్పారు. అది కూడా మంజూరు చేస్తామని అయన అన్నారు.

16 వ వార్డు లో నాన్న కట్టించిన కాలనీ లో జగనన్న కాలనీ లాగా రోడ్లు,డ్రెయిన్లు కరెంటు,మిగతా మౌలిక సదుపాయాలు అభివృద్ధి కోసం 80 కోట్లు అవసరం అవుతాయి అని చెప్పారు. ఆ 80 కోట్ల నిధులు కూడా మంజూరు చేస్తాము అని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు

**చంద్రబాబు అధికారంలోకి వస్తే స్కీమ్‌లన్నీ ఎత్తేస్తారు,**

కావలిలో చుక్కల భూముల పంపిణీకి సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్న


02




## జీవో నెం.1ని కొట్టివేసిన ఏపీ హైకోర్టు

**ప్రజా తపన ,అమరావతి**

జీవో నంబర్ 1 ఏపీ హైకోర్టు కొట్టేసింది. ప్రాథమిక హక్కులు కాలరాసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోదంటూ హైకోర్టు కామెంట్స్ చేసింది. రోడ్లపై బహిరంగ సభలు, రోడ్ షోలకు అనుమతి ఇవ్వొద్దని ఏపీ ప్రభుత్వం జనవరిలో ఈ జీవో నెంబర్-1ను తీసుకొచ్చింది. ఇది ప్రాథమిక హక్కులకు భంగరంగా ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. కొత్తఏడాది నుంచి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జీవో నెం.1 పెను సంచలనమే అయింది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు సభలో జరిగిన తొక్కిసలాట కారణంగా కొందరు చనిపోయారు. దీంతో అలాంటి పరిస్థితి రాకూడదన్న కారణంతో ప్రభుత్వం ఈ జీవో తీసుకొచ్చింది. దీనిపై విపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. ఇది ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా ఉందని విమర్శలు చేశాయి. విమర్శలు ధర్నాలతో ప్రభుత్వం వెనక్కి తగ్గకపోవడంతో న్యాయ స్థానాలను ఆశ్రయించాయి


02




## ఎన్నికలకు పోదాం

**ప్రజా తపన ,ముంబై :**

శివసేన రెండు వర్గాల మధ్య తలెత్తిన వివాదంపై సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చిన మరుసటి రోజే మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే తమ ప్రత్యర్థి వర్గమైన ఏక్‌నాథ్ షిండేకు, బీజేపీకి సవాల్ విసిరారు. తాజా ఎన్నికలకు వెళ్దామని ఛాలెంజ్ చేశారు. "మనమంతా తాజా ఎన్నికలకు వెళ్దాం. ప్రజలే అంతిమ నిర్ణయం తీసుకుంటారు. నేను రాజీనామా ఇచ్చినట్టే, నైతిక బాధ్యత వహించి సీఎం (షిండే)కూడా రాజీనామా చేయాలని శు క్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఉద్ధవ్ అన్నారు. గత ఏడాది తిరుగుబాటు చేసి తన ప్రభుత్వం పడిపోవడానికి కారణమైన శివసేన ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ అనర్హులుగా ప్రకటించాలని, దీనిపై తగిన నిర్ణయం తీసుకోకుంటే మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఆయన చెప్పారు. ప్రస్తుతం స్పీకర్ విదేశాల్లో ఉన్నందున దీనిపై త్వరలోనే ఆయన నిర్ణయం తీసుకోవా లన్నారు. దేశంలో


02


## ఆస్తుల విభజనపై ఏపీ దాఖలు చేసిన పిటీషన్ పై సుప్రీంలో విచారణ

**ప్రజా తపన ,న్యూ ఢిల్లీ :**

ఆస్తుల విభజనపై ఏపీ దాఖలు చేసిన పిటీషన్‌పై సుప్రీంలో విచారణ జరిగింది. ఏపీ పిటీషన్‌పై రిప్లై దాఖలుకు తెలంగాణ, కేంద్రానికి సుప్రీం నాలుగు వారాల గడువు ఇచ్చిది. షెడ్యూల్ 9,10 లలో ఉన్న సుమారు 1.4 లక్షల కోట్ల ఆస్తుల విభజన జరగలేదని సుప్రీంను ఏపీ ప్రభుత్వం ఆశ్రయించింది. ఏపీ ప్రభుత్వం పిటీషన్ పై గతంలో కేంద్రానికి, తెలంగాణకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. సుప్రీంకోర్టు నోటీసులకు తెలంగాణ, కేంద్రం స్పందించలేదు. దీంతో మరో 4 వారాల సుప్రీం గడువు ఇచ్చింది. ఆస్తుల విభజనకు రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయాలన్న ఏపీ అభ్యర్థనను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది.తెలంగాణ పై సుప్రీంకోర్టు లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజనపై ఏపీ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. రూ. 1,42,601 కోట్ల విలువైన ఆస్తులను విభజించకుండా తెలంగాణ కాలయాపన చేస్తోందని ఏపీ ఆరోపిస్తోంది. విభజన జరగాల్సిన 91శాతం ఆస్తులు హైదరాబాద్‌లోనే ఉన్నాయని ఏపీ తెలిపింది. 8 ఏళ్లయినా ఆస్తుల విభజనకు తెలంగాణ సహకరించడం లేదని ఏపీ వెల్లడించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21 ప్రకారం ఏపీ ప్రజల హక్కులకు తెలంగాణ భంగం కలిగించిందంటూ పిటిషన్‌లో ఏపీ పేర్కొంది. ఆస్తుల విభజన త్వరగా జరిగేలా ఆదేశాలివ్వాలని సుప్రీంను ఏపీ కోరింది.





## హంగ్ అవకాశమే లేదు

**ప్రజా తపన ,బెంగళూరు :**

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనాతా పార్టీ విజయానికి ఢోకా లేదని ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై అన్నారు. ముఖ్యమంత్రి ఎవరనేది శాసనసభాపక్షం నిర్ణయిస్తుందన్నారు. రాష్ట్రంలో హంగ్ అసెంబ్లీ వస్తుందంటూ ఎగ్జిట్ పోల్స్ జోస్యాన్ని ఆయన


02


## తెలంగాణ రైతులకు కేంద్రం గుడ్ న్యూస్

**ప్రజా తపన ,హైదరాబాద్**



తెలంగాణ రైతులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. 2021-22 రబీ పంట కాలానికి 15 లక్షల మెట్రిక్ టన్నుల పారాబాయిల్డ్ రైస్‌ను తెలంగాణ రైతుల నుంచి సేకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాసిన లేఖకు వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. 2021-22 (రబీ), 2022-23 (ఖరీఫ్) పంట కాలాలకు సంబంధించి మొత్తం 13.73 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ రైస్ సేకరణకు, లక్ష్యానికి తగినట్లు-గా మిగిలిన బియ్యాన్ని రా రైస్ రూపంలో నిర్ధేశించిన గడువులోపు ఎఫ్‌సీఐకు అందజేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతినిస్తూ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రైతులను దృష్టిలో ఉంచుకుని 2021-22 రబీ కాలానికి రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐకి బియ్యం అందించటానికి ఉన్న


02


## సీబీఎస్ఈ 10, 12 తరగతుల పరీక్షా ఫలితాల విడుదల

**ప్రజా తపన ,న్యూఢిల్లీ :**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (అఃూఇ) పదో తరగతి, పన్నెండో తరగతి పరీక్షల ఫలితాలు శు క్రవారం వెలువడ్డాయి. ఈ రెండు పరీక్షల్లోనూ బాలికలదే పైచేయిగా నిలిచింది. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో పరీక్షలు రాసిన విద్యార్థినీ, ద్యార్థులు ఇఎబవ.నితిఇ.తిని లేదా ఇఎబవతీవబబీబిబ.నితిఇ.తిని ద్వారా తమకు లభించిన మార్కులను తెలుసుకోవచ్చు. లాగిన్ క్రెడెన్షియల్స్‌గా రోల్ నంబరు, స్కూల్ నంబరు, అడ్మిట్ కార్డ్ ఐడీలను ఉపయోగించాలి.సీబీఎస్ఈ పన్నెండో




02

# "తుషార బిందువులు" పుస్తకావిష్కరణ




**ప్రజా తపన. గద్వాల.**

పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్.మురవణి ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త గద్వాల సోమన్న రచించిన 34వ, కొత్త పుస్తకం 'తుషార బిందువులు' బాలగేయాల సంకలనం జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డా.వెన్నపూస బ్రహ్మారెడ్డి, జాతీయ కార్యదర్శి జంపా కృష్ణ కిషోర్ గారుల చేతుల మీద,ప్రకృతి వైద్యశాల, పట్టాభిపురం, గుంటూరులో,జన విజ్ఞాన వేదిక మూడు రోజుల శిక్షణా తరగతులలో తొలి రోజు ఘనంగా ఆవిష్కరించారు.అనంతరం కృష్ణకిషోర్ గారికి జ్ఞాపిక రచయిత సోమన్న బహుకరించారు.. పిదప అనతి కాలంలో 34పుస్తకాలు ప్రచురించడమే కాకుండా, బాలసాహిత్యంలో విశిష్ట సేవలకుగానూ గద్వాల సోమన్న సాహితీ సేవలు ముఖ్య అతిథులైన వక్తలు గొనియాడారు. ఈ కార్యక్రమంలో డా.సోమ శంకర్ రెడ్డి, డా.కోటేశ్వరరావు ,క్రిష్ణయ్య,రమణారావు ,సాహితీమిత్రులు శ్రీనివాసరావు కోడెల గారుల, జె.వి.వి రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# రైతన్నలందరికీ చుక్కల భూములపై పూర్తి హక్కు

(మొదటిపేజీ తరువాయి)

సీఎం జగన్ ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. సమస్య తీవ్ర తెలిసినప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం 2016లో రిజిస్ట్రేషన్ అవ్వకుండా 22ం నిషేధిత జాబితాలో చేర్పించిందన్నారు. ఆ సమస్యలను ఎలా పరిష్కరించాలన్న ఆలోచన చేయకుండా చంద్రబాబు రైతుల పొట్టకొట్టారన్నారు. ఇలా రైతులకు అన్యాయం జరిగిన పరిస్థితుల్లో అవసరాల నిమిత్తం అమ్ముకోవడానికి లేకుండా చేశారన్నారు. వారి సమస్యలు తెలుసుకున్న తాను ఇబ్బందులను తొలగిస్తే తమపైనే అబండాలు వేస్తున్నారని మండిపడ్డారు. మనసున్న ప్రభుత్వంగా రైతులకు మంచి జరగాలని కార్యక్రమాలు చేపడితే వాటిని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో కనీసం సంవత్సరానికి 300 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించేవాళ్లను... అలాంటి ప రిస్థితి ఇప్పుడు లేదన్నారు. చంద్రబాబు ఆయనకు మద్దతు ఇస్తున్న దత్తపుత్రుడు రైతు బాంధువుల వేషం వేశారని విమర్శించారు. ఆ వేషాలతో రోడ్డు ఎక్కారన్నారు. రావణ సైన్యంలో భాగంగా వాళ్లకు ఓ వర్గం మీడియా వంతపాడుతుందన్నారు. వీళ్లంతా రైతులపై దొంగ ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయమే దండగన్న చంద్రబాబు ఓవైపు ఉంటే... ఆయన ఇచ్చిన ప్యాకేజీ, స్క్రిప్టును పట్టుకొని నటించే ప్యాకేజీ స్టార్ ఓవైపు.. వీళ్లిద్దరి డ్రామాను రక్తికట్టించే ఎల్లో మీడియా తానాతందానా అంటూ ఆడతున్నారని విమర్శిం చారు. వీళ్ల డ్రామాలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు జగన్. వీళ్లు వస్తేనే కొనుగోలు ప్రారంభించారన్న తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వీళ్లు అనుకున్నదాని కంటే వేగంగానే ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసిందని అందుకే ఇలాంటి మాట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మరి నాలుగేళ్లు ఎవరి కొన్నారని ప్రశ్నించారు జగన్. 2 లక్షల 10 వేల కోట్ల రూపాయలు నేరుగా ప్రజల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని అన్నారు జగన్. ఇది దేశ చరిత్రలోనే ఎక్కడా లేదన్నారు. ఈ డబ్బులు ఊరికే పంచిపెడుతున్నానంటూ టీడీపీ వారి గజదొంగల ముఠా ప్రచారం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. సంక్షేమ కార్యక్రమాలు దండగ అని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అంటే చంద్రబాబుకు ఓటు వేస్తే సంక్షేమ కార్యక్రమాలు ఎవరికీ రావని చెబుతున్నారన్నారు. స్కీమ్‌లను ఎత్తేసి దోచుకో, పంచుకో తినుకో అనే పద్ధతి తీసుకొస్తారని అన్నారు.

# జీవో నెం.1ని కొట్టివేసిన ఏపీ హైకోర్టు

(మొదటిపేజీ తరువాయి)

విపక్షాలు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఏపీ హైకోర్టులో పిటిషన్ వేశారు. అదే జీవోను వ్యతిరేకిస్తూ తెలుగుదేశం నేత మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, కన్నా లక్ష్మీనారాయణ, ఏపీపీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు సహా చాలా మంది పిటిషన్లు వేశారు. అన్ని పిటిషన్లు తీసుకున్న హైకోర్టు పలుమార్లు విచారించింది. అనంతరం తీర్పును నేటికి వాయిదా వేసింది. తాజాగా ఆ జీవోను కొట్టేస్తూ తీర్పు వెలువరించింది.

**విపక్షాల హర్షం**

జీవో నెంబర్ 1 ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కు పాల్పడేలా ఉందని హైకోర్టు కొట్టి వేయడంపై విపక్షాలు సంతృప్తి వ్యక్తం చేశాయి. "న్యాయస్థానం న్యాయమే చేసింది" ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యల పట్ల నినదించే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని సోము వీర్రాజు స్పందించారు. ప్రభుత్వ ఆంక్షలు ఫలితంగా ప్రజా ఉద్యమాలు నిర్వీర్యం అవుతున్న తరుణంలో జీఓ నెం.1 విషయంలో కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ఏ1 తెచ్చిన జీవో1ని హైకోర్టు కొట్టేసిందని.. ఫ్యాక్షన్ పాలనపై ప్రజాస్వామ్యం గెలిచిందని నారా లోకేష్ సంతృప్తి వ్యక్తం చేశారు. రాజారెడ్డి రాజ్యాంగం ఇక చెల్లదంటూ అంబేద్కర్ రాజ్యాంగం నిరూపించిందన్నారు. ప్రాథమిక హక్కులకు విఘాతంగా ఉన్న జీవో నెం.1ని కొట్టివేసిన ఏపీ హైకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు సభలు, రోడ్ షోలు, ర్యాలీలపై ఆంక్షలు తెచ్చారన్నారు. హైకోర్టులో జీవో నెం.1 కొట్టివేతపై స్పందించిన ఎంపీ రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ.. పిచ్చి కుక్క కాటుకి ఆలస్యంగానైన చెప్పు దెబ్బ తగిలిందన్నారు. ఇకనుంచైనా ప్రభుత్వం తింగరి వేషాలు మానెయ్యాలని సూచించారు. ఈ మధ్య కాలంలో ఎన్ని అరాచకాలు చేశారోనని, మరో సీఎం ఉంటే ఈపాటికే రాజీనామా చేసేవారని ఎంపీ రఘురామ వ్యాఖ్యానించారు. జీవో నెం.1 జీవో ప్రాథమిక హక్కులకు విఘాతంగా ఉందని న్యాయస్థానం పేర్కొంటూ కొట్టి వేసింది. రాష్ట్రంలో సభలు, రోడ్‌షోలు, ర్యాలీలపై ఆంక్షలు విధిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.1 ను తీసుకువచ్చింది. ఈ జీవోను సీపీఐ నేత రామకృష్ణ సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. రామకృష్ణ తరపున లాయర్ అశ్వినీకుమార్ వాదనలు వినిపించారు. రోడ్ షోలను కట్టడి చేసేలా జీవో ఉందని, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే జీవో తెచ్చారని, పోలీస్ యాక్ట్ 30కు భిన్నంగా జీవో నెం.1 జారీ చేశారని న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరువైపు వాదనలు విన్న అనంతరం హైకోర్టు ఈ మేరకు జీవో నెం.1ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

**జీవో 1 పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం టీడీపీ అధినేత చంద్రబాబు**

జీవో 1 పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. అంతిమంగా అంబేద్కర్ రాజ్యాంగానిదే విజయమని, సీఎం జగన్ నియంతృత్వానిది కాదని పేర్కొన్నారు. జగన్ లాంటి నాయకులు వస్తారనే నాడు ఊహించి రాజ్యాంగంలో పౌరుల ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పించారని చంద్రబాబు గుర్తుచేశారు. రాష్ట్రంలో సభలు, రోడ్‌షోలు, ర్యాలీలపై ఆంక్షలు విధిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.1 ను తీసుకువచ్చింది. ఈ జీవోను సీపీఐ నేత రామకృష్ణ సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. రామకృష్ణ తరపున లాయర్ అశ్వినీకుమార్ వాదనలు వినిపించారు. రోడ్ షోలను కట్టడి చేసేలా జీవో ఉందని, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే జీవో తెచ్చారని, పోలీస్ యాక్ట్ 30కు భిన్నంగా జీవో నెం.1 జారీ చేశారని న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరువైపు వాదనలు విన్న అనంతరం హైకోర్టు ఈ మేరకు జీవో నెం.1ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రాథమిక హక్కులకు విఘాతంగా ఉందని, రోడ్ షోలను కట్టడి చేసేలా జీవో ఉందన్న పిటిషన్ల న్యాయవాది వాదనలతో న్యాయస్థానం ఏకీభవిస్తూ ఆ జీవోను కొట్టి వేస్తూ సంచలన తీర్పు ఇచ్చింది.

# ఎన్నికలకు పోదాం

(మొదటిపేజీ తరువాయి)

నిస్సిగ్గు వ్యవహారాలు జరుగుతున్నాయని, వాటిని ఆపాలని ప్రధానమంత్రిని తాను కోరుతున్నానని అన్నారు. మహారాష్ట్ర పేరుప్రతిష్టలను దిగజార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇలాంటివి జరగడానికి వీల్లేదని చెప్పారు.

**మాజీ గవర్నర్‌పై చర్యకు ఉద్ధవ్ డిమాండ్**

కాగా, మాజీ గవర్నర్ భగత్ సింగ్ కోష్యారి నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టిన నేపథ్యంలో ఆయనపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఉద్ధవ్ డిమాండ్ చేశారు. ఒకరిపై చర్యలు తీసుకుంటే ఇతరులు ఇలాంటి చట్టవిరుద్ధమైన పనులు చేయరని అన్నారు.

**సుప్రీంకోర్టు ఏమి చెప్పింది?**

రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న గవర్నర్, రాష్ట్ర శాసనవ్యవస్థలో అత్యున్నత పదవిలో ఉన్న సభాపతి తీసుకున్న తప్పుడు నిర్ణయాలతోనే గత ఏడాది మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వం పతనమైందని సర్వోన్నత న్యాయస్థానం గురువారంనాడు ఇచ్చిన తీర్పులో పేర్కొంది. గత ఏడాది జూన్‌లో ఉద్ధవ్ ఠాక్రేను విశ్వాస పరీక్షకు ఆహ్వానించడంలో గవర్నర్ తీసుకున్న నిర్ణయం తప్పేనని రాజ్యాంగ విస్తృత ధర్మాసనం తేల్చిచెప్పింది. స్పీకర్, ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం విషయంలో తప్పించుకునే ధోరణిని ప్రదర్శించినప్పుడే, మంత్రివర్గం సలహాలు లేకుండానే గవర్నర్‌కు జోక్యం చేసుకునే అధికారం ఉంటుందని పేర్కొంది. విశ్వాస పరీక్ష విషయంలో కాదని పరోక్షంగా వ్యాఖ్యానించింది. ఒక రాజకీయ పార్టీ అంతర్గత వివాదంలో, పార్టీల మధ్య వివాదాల్లో జోక్యం చేసుకునే అధికారాన్ని రాజ్యాంగం గానీ, చట్టం గానీ గవర్నర్‌కు ఇవ్వలేదని, కేవలం అనర్హతను ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు రాసిన లేఖను ఆధారంగా చేసుకుని, ముఖ్యమంత్రిని విశ్వాస పరీక్షకు ఆహ్వానించడం తప్పేనని తెలిపింది. సీఎం పదవికి ఉద్ధవ్ రాజీనామా చేశాక బీజేపీ మద్దతుతో ప్రభుత్వ ఏర్పాటుకు శిందే వర్గాన్ని గవర్నర్ ఆహ్వానించడాన్ని సమర్ధించింది. చీఫ్‌విప్ విషయంలోనూ స్పీకర్ రాహుల్ నర్వేకర్ నిర్ణయాన్ని కూడా సుప్రీంకోర్టు తప్పుబట్టింది. చీఫ్ విప్ విషయంలో స్పీకర్ తప్పుడు నిర్ణయం తీసుకున్నారని సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రంగా ఆక్షేపించింది. శిందే వర్గంపై అనర్హత పిటిషన్ల విచారణను ఏడుగురు సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేస్తున్నట్లు జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేశారు.

# సీబీఎస్ఈ 10, 12 తరగతుల పరీక్షా ఫలితాల విడుదల

(మొదటిపేజీ తరువాయి)

తరగతి ఫలితాల్లో త్రివేంద్రం 99.91 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో నిలిచింది. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ 78.05 శాతంతో ఈ జాబితాలో అట్టడుగున ఉంది.

**మెరిట్ లిస్ట్ లేదు**

పదో తరగతి, పన్నెండో తరగతి విద్యార్థినీ, విద్యార్థుల ఉత్తీర్ణతకు సంబంధించిన మెరిట్ లిస్ట్‌ను ప్రచురించరాదని సీబీఎస్ఈ నిర్ణయించింది. అనారోగ్యకరమైన పోటీని నివారించేందుకు ఈ చర్య తీసుకుంది. అదేవిధంగా ఫస్ట్ డివిజన్, సెకండ్ డివిజన్, థర్డ్ డివిజన్‌లను కూడా ఇవ్వకూడదని నిర్ణయించింది.సబ్జెక్టుల్లో అత్యధిక మార్కులు స్కోర్ చేసిన 0.1 శాతం మంది విద్యార్థినీ, విద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్లను ఇవ్వాలని నిర్ణయించింది.సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షలకు మొత్తం 21,84,117 మంది రిజిస్టర్ చేయించుకున్నారు. వీరిలో 21,65,805 మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 20,16,779 మంది ఉత్తీర్ణులయ్యారు. అంటే 93.12 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. పదో తరగతిలో 44,297 మందికి 95 శాతం కన్నా ఎక్కువ మార్కులు పొందారు. 1,95,799 మంది 90 శాతం కన్నా ఎక్కువ మార్కులు పొందారు. పదో తరగతి పరీక్షల్లో బాలికలదే పైచేయి అయింది. ఈ పరీక్షల్లో బాలురు 92.27 శాతం మంది, బాలికలు 94.25 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. సీబీఎస్ఈ పన్నెండో తరగతి పరీక్షల్లో త్రివేంద్రం రీజియన్ (99.91 శాతంతో) ప్రథమ స్థానంలో నిలిచింది. రెండో స్థానంలో బెంగళూరు, మూడో స్థానంలో చెన్నై నిలిచాయి. గౌహతి చివరి స్థానంలో ఉంది.ఇదిలావుండగా, సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం గత ఏడాది కన్నా 1.28 శాతం తగ్గింది. గత ఏడాది 94.40 శాతం మంది ఉత్తీర్ణులు కాగా, ఈ ఏడాది 93.12 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు.

**పన్నెండో తరగతిలో తగ్గిన ఉత్తీర్ణత శాతం**

సీబీఎస్ఈ పన్నెండో తరగతి పరీక్షల్లో ఢిల్లీ విద్యార్థినీ, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తగ్గిపోయింది. 2022లో 96.29 శాతం మంది ఉత్తీర్ణులు కాగా, 2023లో 92.21 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఢిల్లీ నుంచి 3,51,462 మంది ఈ పరీక్షలకు హాజరుకాగా, 3,24,094 మంది ఉత్తీర్ణులయ్యారు. సీబీఎస్ఈ పన్నెండో తరగతి పరీక్షా ఫలితాలను తెలుసుకోవాలంటే, రోల్ నంబర్, స్కూల్ నంబర్, అడ్మిట్ కార్డ్ ఐడీ, పుట్టిన తేదీ ఉండాలి.

**ప్రదాని మోదీ అభినందనలు**

సీబీఎస్ఈ పదో తరగతి, పన్నెండో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందించారు.

# తెలంగాణ రైతులకు కేంద్రం గుడ్ న్యూస్



(మొదటిపేజీ తరువాయి)

గడువును ఇప్పటికే పలుమార్లు పెంచినప్పటికీ ఫలితం లేదని, చివరగా మరో అవకాశం ఇవ్వమని తాను చేసిన విజ్ఞప్తి మేరకు గడువును ఈనెల 31కి పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. కనీస మద్దతు ధర చెల్లించి తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర ప్రభు త్వం అత్యధిక మొత్తంలో బియ్యాన్ని సేకరిస్తోందని చెప్పారు. పెరుగుతున్న సేకరణకు అనుగుణంగా మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవాలని పదే పదే చెబుతున్నా ఆ దిశగా చర్యలు చేప ట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనేక సార్లు గడువు పెంచినా, గత సంవత్సరం రబీ పంట కాలానికి సంబంధిం చిన బియ్యాన్ని ఈ సంవత్సరం రబీ పంటకాలం పూర్తయినా అందించలేకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. వీటికి తోడు అక్కడక్కడ కొంతమంది మిల్లర్లు అడ్డదారిన స్లప చేస్తున్న రీసైకిల్డ్ బియ్యాన్ని అరికట్టడంలో కూడా తెలంగాణ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు. కనీసం ఇకనైనా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సమయానికి ధాన్యాన్ని సేకరించి, అందుకు తగినట్టు-గా మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచుకుని, రీసైకిల్డ్ బియ్యం సరఫ రాను అరికట్టి ఒప్పందం మేరకు ఎఫ్‌సీఐకి సకాలంలో బియ్యాన్ని అందించడంలో నిర్ధిష్ట ప్రణాళికను రూపొందిం చుకొని రైతుల సంక్షేమానికి కృషి చేయాలని కిషన్‌రెడ్డి తెలంగాణ సర్కారుకు సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో చాలా కాలంగా తెలంగాణ ప్రభుత్వం , కేంద్రం మధ్య వివాదం ఏర్పడుతోంది. కేంద్రం ధాన్యం కొనుగోలు చేయనంటోందని అందుకే తాము కూడా రైతుల వద్ద కొనుగోలు చేయడం లేదని గతంలో తెలంగాణ సర్కార్ ప్రకటించడం వివాదాస్పదమయింది. అయితే ప్రతి గింజనూ కేంద్రం కొనుగోలు చేస్తోందని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ వివాదానికి ఇప్పటికీ ముగింపు లేదు. అయితే ఈ సారి కేంద్రంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేస్తోంది తెలంగాణ ప్రభుత్వం.

# హంగ్ అవకాశమే లేదు

(మొదటిపేజీ తరువాయి)

కొట్టివేశారు."హంగ్ అసెంబ్లీకి అవకాశమే లేదు. మేము సునాయాసంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. రేపటి వరకూ (ఎన్నికల ఫలితాలు వెలువడే రోజు) 141 సీట్లు గెలుచుకుంటామనే ఆనందంలో ఆయనను (డీకే శివకుమార్) ఉండనీయండి. బీజేపీ శాసనసభా పక్షం సమావేశంలో సీఎం ఎవరనేది నిర్ణయిస్తారు" అని బొమ్మై శుక్రవారంనాడు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.

ఆపరేషన్ లోటస్...

బీజేపీ ఎప్పుడూ ఆపరేషన్ లోటస్‌కు పాల్పడలేదని, అపవిత్ర కూటమికి పాల్పడింది కాంగ్రెస్సేనని మరో ప్రశ్నకు సమాధానంగా బొమ్మై చెప్పారు. ఎవరితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసేదీ తాము నిర్ణయిస్తామని జేడీఎస్ చెబుతుండటంపై అడిగినప్పుడు, గతంలోనూ తాను కింగ్‌మేకర్ కాదని, కింగ్ అని కుమారస్వామి చెప్పారని, ఎవరి అంచనాలు వారికి ఉంటాయని అన్నారు.

**నిర్ణయం జరిగిపోయింది: జేడీఎస్**

కాగా, కర్ణాటకలో ఎవరితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయాలనే దానిపై తమ పార్టీ ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకుందని జేడీఎస్ నేత తన్వీర్ అహ్మద్ శుక్రవారం సంచలన ప్రకటన చేశారు. అయితే, తమ కూటమి భాగస్వామి ఎవరో వెల్లడించేందుకు ఆయన నిరాకరించారు. తగిన సమయం వచ్చినపుడు తామే బహిరంగంగా చెబుతామన్నారు. కర్ణాటక, కన్నడికులకు స్థితిగతులను మెరుగుపరచే నిర్దిష్ట ప్రోగ్రాంలు అమలు చేయాలని, వాటిని ఎవరైతే సమర్థవంతంగా అమలు చేయగలరో తమకు తెలుసునని, వారితోనే తాము జత కడతామని చెప్పారు.

# గంటకు 250 కాల్స్

**విజయవాడ:**

వైసీపీ ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అంటే యిదేదో జగన్ కు జనాదరణ బ్రహ్మాండంగా ఉందనడానికి తార్కానంఎంత మాత్రం కాదు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే జనాలు తమ సమస్యలను ప్రభుత్వానికి నివేదించుకునే అవకాశం యివ్వడమే. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం ఒక టోల్ ఫ్రీ నంబర్ ను కేటాయించింది.ఆ నంబర్ కే కాల్స్ వెల్లువెత్తాయి. రమారమి గంటకు250 చొప్పున కాల్స్ వస్తున్నాయి. అంటే జగన్ నాలుగేళ్ల కాలంలో సమస్యలు ఎంతగా పేరుకుపోయాయి అన్నది ఈ కాల్స్ ను బట్టే అవగతమౌతోంది. జనాలు ఈ టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి చెప్పుకుంటే.. వారి సమస్య అలా పరిష్కారం అయిపోతుందన్నంత రేంజ్ లో ప్రచారం చేశారు. దీంతో జగన్ పాలనలో పేరుకుపోయిన సమస్యలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. నాలుగు గంటల్లో వెయ్యిమంది ఫిర్యాదులు చేశారంటేనే సమస్యలు ఏ స్థాయిలో పేరుకుపోయాయన్నది అర్థమైపోతోంది. నిజానికి ప్రజా సమస్యల పరిష్కారాలకే ప్రభుత్వ యంత్రాంగం ఉన్నది.గ్రామస్థాయి నుండి సెక్రటేరియట్ లో పనిచేసే అత్యున్నత స్థాయి అధికారులందరు ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి. అయితే జగన్ హయాంలో ఆ దిశగా పనులు జరగడం లేదనడానికి జగనన్నకు చెబుతాం కార్యక్రమానికి ఈ స్థాయిలో ఫిర్యాదులు వెల్లువెత్తడమే నిదర్శనం. రోడ్లు ,ఆరోగ్య కేంద్రాల పనితీరు, ఫించన్లు, రేషన్ వంటి సమస్యలే అధికంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై సందేహాలు, అనుమానాలూ వ్యక్తమౌతున్నాయి. పాలనలో నాలుగేళ్లు పూర్తయ్యాయి. మరి నాలుగేళ్లలో చేయనిది, చేయలేనిదీ.. ఒక్క ఫోన్ కాల్ కు స్పందించి జగన్ ప్రభుత్వం చేస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. రాష్ట్రంలో అభివృద్ధే కాదు.. సంక్షేమం కూడా అందని ద్రాక్షగానే మారిందన్న విమర్శలూ వెల్లువెత్తుతున్నాయన్నది కేవలం విమర్శే కాదు.. కాదనలేని వాస్తవం.

# మూడు పార్టీలకు ప్రతిష్ఠాత్మకం

**రాజమండ్రి:**

2024 ఎన్నికలు మూడు పార్టీలకూ ఆఖరి పోరాటం అనే చెప్పాలి. ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేపట్టిన వారే ధన్యులు.. లేని పక్షంలో ప్రతిపక్ష పాత్ర కాదు కదా.. కనీసం రాష్ట్రంలో మనుగడ సాగించడం కూడా కష్టమే అని చెప్పాలి. కేవలం పార్టీలకే కాదు.. పత్రికలు, చానళ్లకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. దీంతో అన్ని పార్టీలు, పత్రికలు, చానళ్లు కూడా 2024 ఎన్నికలను చావో రేవోగా తీసుకొంటున్నాయి. ప్రతి సీటూ గెలిచి తీరాల్సిందే. ప్రతీ ఓటు పడి తీరాల్సిందే. దీని కోసం ఎంతైనా చేస్తున్నారు. ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్నారు. సర్వేల మీద సర్వేలు చేయిస్తున్నారు. నియోజకవర్గాల్లో అభ్యర్థులు, ఇతర నాయకులు ఎంత ప్రయత్నాలు చేస్తున్నా, అధినాయకుల ప్రసన్నత కోసం ఎంతగా తహతహలాడుతున్నా అధిష్ఠానం అంతగా పట్టించుకోవడం లేదు. కేవలం గెలుపు గుర్రాలకు మాత్రమే సీటు ఇచ్చే ఆలోచనలో ఉన్నారు. ఆయన చంద్రబాబుకు దగ్గరి బంధువైనా, ముఖ్యమంత్రి జగన్‌కు బాగా కావాల్సిన వాడైనా, పవన్‌కు ఆప్తమిత్రుడైనా సరే అతనికి అర్హత కేవలం గెలవడమే.. అది ఉంటేనే అతనికి సీటు ఇస్తారు. లేకపోతే పక్కన పెడతారు. దీని కోసం అనేక సర్వేలు చేయిస్తున్నారు. విచారణలు చేయిస్తున్నారు. ఆరాలు తీస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి రాకపోయినా ఆ పార్టీ మనుగడ పూర్తిగా కష్టతరం అవుతుంది. 2029 నాటికి కనుమరుగు అవుతుంది. ఇదే తాజా రాజకీయాల్లో కొనసాగుతున్న స్ట్రాటజీ.. దీంతో 24 ఎన్నికల ఫీవర్ అందరికీ పట్టుకుంది. ప్రతీ క్షణం విలువైనదిగా వారు భావిస్తున్నారు. ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు.2024లో ఎలాగైనా ముఖ్యమంత్రి పదవి దక్కించుకోవడం కోసం చంద్రబాబు నానా అవస్థలు పడుతున్నారు. వయస్సు మీద పడుతున్నా అవేమీ పట్టించుకోకుండా అహర్నిశలూ కష్టపడుతు న్నారు. ఈ సారి ఎలాగైనా చంద్రబాబు అధికారంలోకి వచ్చి తీరాలి. లేని పక్షంలో ఆయనకు సినిమా కష్టాలన్నీ వైసీపీ నాయకులు చూపిస్తారు. ఆ విషయం చంద్రబాబుకు కూడా తెలుసు. అందుకే తండ్రీ కొడుకులు నానా అవస్థలు పడుతున్నారు. గెలుపు గుర్రాలకే సీటు ఇచ్చే ఆలోచనలో ఉన్నారు. వారు ఎంతటి దగ్గర వారైనా, రక్త సంబంధీకులైనా, పార్టీలో ఎంత సీనియర్ అయినా సరే నోచాన్స్.. కేవలం గెలిచే అర్హత మాత్రమే ఉండాలి. అటువంటి వారు ఎంత చిన్న వయస్సు వారైనా కనీస అర్హత లేకపోయినా సరే వారికే సీటు ఇవ్వనున్నారు. అంతేగాక టీడీపీ ఈ ఎన్నికల్లో డబ్బుకు కూడా ప్రాధాన్యత ఇవ్వనుంది. బాగా సొమ్ములు ఖర్చు పెట్టే వారికే ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఓ పక్కన సర్వేలో మంచి రిపోర్టు రావాలి. దీనికి తోడు డబ్బు కూడా ఉండాలి. అటువంటి అభ్యర్థులకు మాత్రమే సీట్లు ఇస్తారు. చివరికి మంగళగిరిలో సర్వేలో లోకేష్ గెలుపు కష్టం అని సర్వే రిపోర్టు వచ్చినా సరే ఆయనకు బదులు వేరే వ్యక్తికి సీటు ఇస్తారు. ఇదీ తాజాగా టీడీపీలో అంతరంగిక పరిస్థితి.ఇక వైసీపీ విషయానికి వస్తే 24లో వైనాట్ 175 అంటూ ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కానీ క్షేత్ర స్థాయిలో అంత సీన్ లేదు. కేవలం నవరత్నాల మీదనే జగన్ ఆధారపడ్డారు.అభివృద్ధి జాడ కనపడటం లేదు. అయితే 24లో మరోసారి అధికారంలోకి రావడానికి జగన్ అన్ని చర్యలు తీసుకొంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీ అవ్వడం వల్లఆయనకు అన్నీ సాధ్యంగానే ఉన్నాయి. నవరత్నాలతో బాటు ఇతర పథకాలు, పనులు కూడా చేయిస్తున్నారు. దీనికి తోడు 24 ఎన్నికల్లో డబ్బులు అధికంగా ఖర్చు చేసేపార్టీ వైసీపీ అని చెప్పాలి. 24లో ఒక్కసారి అధికారంలోకి వస్తే చాలు.. భవిష్యత్తులో ప్రతిపక్షాల బెడద పూర్తిగా తొలగిపోతుంది. ముఖ్యంగా చంద్రబాబు సీన్ కూడా అయిపోతుంది.ఆలోచనలో వీరు కూడా గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. గెలుపు గుర్రాల కోసం వెతుకులాట ప్రారంభించారు.జనసేన 2014లో టీడీపీకి సపోర్టు చేసింది. 2019లో సొంతంగా పోటీ చేసి చతికిల పడింది. 24లో టీడీపీతో పొత్తు అంటోంది. అయితే టీడీపీతో పొత్తు ఎటు దారి తీస్తుందో వారికే అర్థం కావడం లేదు. అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పదవి ఎవరి చేపడతారు అనేది క్లారిటీ లేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే పవన్ పరిస్థితి ఏంటీ అనే ఆలోచన వేధిస్తోంది. పవన్ ముఖ్యమంత్రి కాకుండా ఐదు సంవత్సరాలు ఏం చేస్తారు. అప్పుడు కేడర్ పరిస్థితి ఏంటీ ఇలా ఎన్నో ప్రశ్నలు జనసైనికులను చుట్టుముడుతున్నాయి.

# నెల్లూరులో ఆసక్తికరంగా పాలిటిక్స్

**నెల్లూరు:**

నెల్లూరు జిల్లాలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. మొన్నటి వరకు రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న నేతలు భేటీ అయ్యారు. ఈ పరిణామాలు జిల్లాలో ఆసక్తికరంగా మారాయి. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డితో దుత్తలూరులో సమావేశం అయ్యారు. కంభంతో మేకపాటి భేటీ ఆసక్తికరంగా మారింది.. ఇద్దరు నేతలు దాదాపు రెండు గంటలకుపైగా భేటీ అయ్యారు. తాజా రాజకీయాలపై ఇద్దరు చర్చించుకున్నారు.తాను, మేకపాటి గత ముప్పై ఏళ్లుగా రాజకీయంగా ప్రత్యర్థులుగా ఉన్నామన్నారు కంభం విజయరామిరెడ్డి. నియోజకవర్గ అభివృద్ధిలో కంభంతో కలిసి నడుస్తానన్నారు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి. ప్రస్తుతం తాను ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా ఉన్నానని.. ఈ నియోజక వర్గంలో కంభం విజయ రామిరెడ్డి, తాను ప్రతి ఒక్కరికీ తెలుసు అన్నారు. విజయరామిరెడ్డితో కలసి ఉదయగిరి నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు.మొన్నటి వరకు రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న నేతలు ఉన్నట్టుండి సమావేశం కావడం రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి టీడీపీలో చేరతారనే చర్చ జరుగుతోంది. దీంతో ఉదయగిరి టీడీపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఇప్పటికే ఉదయగిరి టీడీపీ ఇంఛార్జ్‌గా బొల్లినేని రామారావు ఉన్నారు. ఒకవేళ మేకపాటి టీడీపీలోకి వస్తే టికెట్ ఎవరికి ఇస్తారనే చర్చ మొదలైంది. మేకపాటి కూడా టికెట్ విషయంలో మద్దతు కోసం కంభం విజయరామిరెడ్డిని కలిశారా అనే చర్చ జరుగుతోంది.ఇటు వైఎస్సార్‌సీపీ కూడా ఇప్పటి వరకు ఉదయగిరి నియోజకవర్గానికి ఇంఛార్జ్‌ను నియమించలేదు. ఈ రేసులో మేకపాటి అభినయ్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనకు బాధ్యతలు అప్పగిస్తారని చర్చించుకుంటున్నారు. మరో ఒకటి రెండు పేర్లు వినిపిస్తున్నా.. మేకపాటి కుటుంబానికే టికెట్ ఇస్తారని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే మేకపాటి ఫ్యామిలీ ఉదయగిరిపై ఫోకస్ పెట్టింది.. పార్టీ నేతలు చేజారి పోకుండా జాగ్రత్త పడుతోంది.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి అనుకూలంగా ఓటు వేశారనే ఆరోపణలతో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ సస్పెండ్ చేసింది. ఆయనతో పాటూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రాంనారాయణరెడ్డిపై కూడా వేటు పడింది. ఆ తర్వాత ఉదయగిరిలో స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలతో సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాజకీయాలు వేడెక్కాయి. మళ్లీ చాలా రోజుల తర్వాత చంద్రశేఖర్ రెడ్డి రాజకీయాల్లో బిజీ అయ్యారు. కంభం విజయరామిరెడ్డితో భేటీ అయ్యారు. మొత్తం మీద నెల్లూరు జిల్లా రాజకీయాలు రసవత్తరంగా మారాయి

# ఐడియా అదుర్స్.. కానీ అవుతుందా?

**కాకినాడ:**

షరతులు పెట్టి ముఖ్యమంత్రి పదవిని సాధించలేమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకం అన్నారు. బలాన్ని బట్టి సీట్లు అడుగుతామని చెప్పారు. జనసేనకు పట్టున్న ప్రాంతంలో ఖచ్చితంగా పోటీ చేస్తామని తెలిపారు. తన సత్తా ఏంటో చూపించి అప్పుడు ముఖ్యమంత్రి పదవి అడుగుతానని, అంతే తప్ప ముందుగా తనకు ముఖ్యమంత్రి పదవి కావాలని చెప్పి పొత్తులు కుదుర్చుకునే ప్రసక్తి లేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆయన జనసేన నేతలతో మాట్లాడారు. పొత్తులపై విముఖలతో ఉన్న పార్టీలను ఖచ్చితంగా ఒప్పిస్తామని తెలిపారు. తనను ముఖ్యమంత్రిని చేయాలని బీజేపీని కాని, టీడీపీని కాని అడగబోనని పవన్ కల్యాణ్ తెలిపారు. ముందస్తు ఎన్నికలు అంటున్నారు కాబట్టి జూన్ 3వ తేదీ నుంచి ఇక్కడే ఉంటానని, ప్రజాసమస్యలపై పోరాడతానని పవన్ తెలిపా?. ముఖ్యమంత్రి పదవి వరించి రావాలి కాని, మనం కోరుకుంటే అది వచ్చేది కాదని పవన్ కల్యాణ? అభిప్రాయపడ్డారు. మూడు పార్టీలు కలిసి... అంటే వైసీపీని ఓడించేందుకు పవన్ అన్ కండిషనల్‌గా పొత్తులు పెట్టుకోవాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తనకు బలం ఉన్న స్థానాల్లో మాత్రం ఖచ్చితంగా పోటీ చేయాలని ఆయన నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. పొత్తులకు ముఖ్యమంత్రి పదవి అభ్యర్థి ప్రామాణికం కాదని పవన్ అన్నట్లు చెబుతున్నారు. బీజేపీతో కలుపుకుని టీడీపీతో కలసి వెళ్లాలన్న ప్రయత్నంలోనే పవన్ కల్యాణ్ ఉన్నారు. కనీసం ముప్పయి స్థానాల్లో గెలిచేలా ఆయన ప్లాన్ చేసుకుంటున్నారు అప్పుడు కర్ణాటక తరహాలో తననే పిలిచి మరీ ముఖ్యమంత్రి పదవి ఇస్తారన్న నమ్మకంతో పవన్ కల్యాణ్ ఉన్నట్లు కనపడుతుంది. అందరూ అనుకున్నట్లుగా, హరిరామజోగయ్య లాంటి వాళ్లు చెబుతున్నట్లుగా ముఖ్యమంత్రి పదవి తనకు ముఖ్యం కాదని, పొత్తులు కుదరడానికి ముఖ్యమంత్రి పదవి అడ్డం కాదని పవన్ స్పష్టం చేశారు. అంటే కింగ్ మేకర్‌గా కావాలన్నదే పవన్ ఉద్దేశ్యంగా కనిపిస్తుంది. ఆలోచన బాగుంది.. కానీ అది గ్రౌండ్ అవుతుందా? లేదా? అన్న అనుమానాలే జనసైనికులను వేధిస్తున్నాయి.

### సినిమా తరహా రాజకీయాలు

ఆంధ్రప్రదేశ్‌లో సినిమా తరహా రాజకీయాలు నడుస్తున్నాయి. ఇదే అధికారంలోనూ రిపీట్ అవుతుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికలలో ఏపీలో టీడీపీ, జనసేన కలసి పోటీ చేస్తాయని రెండు పార్టీలకు చెందిన క్యాడర్ కూడా విశ్వాసంతో ఉంది. రెండు అధికారంలోకి వస్తే తొలి రెండున్నరేళ్లు చంద్రబాబు, చివరి రెండున్నరేళ్లు పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అవుతారన్న ప్రచారం కూడా నడుస్తుంది. అయితే ఇది రివర్స్ అయినా ఆశ్చర్యం లేదు. జనసేన తొలి రెండున్నరేళ్లు తమకు ముఖ్యమంత్రి పదవి కావాలని కోరే అవకాశముంది. ఇప్పుడు ఏపీలో టూర్లు కూడా అలాగే సాగుతున్నాయి. ముందుగా చంద్రబాబు వచ్చి పర్యటించి వెళతారు. ఆ తర్వాత జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చి పరామర్శిస్తారు. అదే తరహా పాలన చూడబోతున్నామంటూ సోషల్ మీడియాలో ఇటు టీడీపీ, అటు జనసేన అభిమానులు పోస్టింగ్‌లు పెట్టడం చర్చనీయాంశమైంది. ఏపీలో అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు అనేక మంది నష్టపోయారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు దిగాలు పడుతున్నారు. ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెబుతున్నప్పటికీ ఇంత వరకూ తడిసిన ధాన్యం అంతా రైతుల వద్దనే ఉంది.ఈ నేపథ్యంలో ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు నాలుగు రోజుల పాటు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పర్యటించారు. రైతులను పరామర్శించారు. తడిసిన పంటను పరిశీలించారు. ప్రభుత్వానికి 72 గంటల పాటు డెడ్‌లైన్ కూడా విధించారు. ధాన్యం కొనుగోలు చేయకపోతే జగన్ ఇంటి వద్దకు ఆ ధాన్యం తీసుకువచ్చేలా రైతులు సిద్ధంగా ఉండాలని చంద్రబాబు పిలుపు నిచ్చారు కూడా. 72 గంటల డెడ్‌లైన్ ముగిసింది. దీంతో చంద్రబాబు కలెక్టరేట్‌ల వద్ద నిరసనలు తెలియజేయాలని పార్టీ నేతలకు పిలుపు నిచ్చారు

# నల్గొండలో కృష్ణమ్మ పరుగులు

**నల్గొండ:**

నల్గొండ జిల్లా వాసుల 16 ఏళ్ల కళ సాకారమైంది. ఇక బీడు భూముల్లో కృష్ణమ్మ పరుగులు పెట్టనుంది. జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఉదయ సముద్రం ఎత్తిపోతల ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతమైంది. మూడ్రోజుల క్రితం మొ?దటి మోటర్ ట్రయల్ రన్ నిర్వహించగా.. తాజాగా రెండో మోటర్ ద్వారా ట్రయల్ రన్ పూర్తి చేశారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ మోటార్ల ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తైంది.నార్కట్‌పల్లి మండలం చౌవంపల్లిలోని పంప్‌హౌస్‌లో ఇంజినీర్లు మోటార్ల కంట్రోల్ బోర్డును స్విచ్ ఆన్ చేసి మోటార్ల ద్వారా బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్‌లోకి నీటిని తోడారు. మోటార్ల ట్రయల్ రన్ విజయవంతం కావడంతో నార్కట్‌పల్లి, నల్గొండ, కట్టంగూర్ మండలాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు అందనుంది. అలాగే జిల్లాలోని 107 గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు అధికారులు రూపకల్పన చేశారు. ఉదయ సముద్రం రిజర్వాయర్ ద్వారా 6.70 టీఎంసీల నీటిని లిఫ్టు చేయాలని అధికారులు భావిస్తున్నారు.నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తికి సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు. ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా రైతులకు త్వరలో సాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు.ఉమ్మడి ఏపీలో 2007లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్రెడ్డి ఈ రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన చేశారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగింది. రిజర్వాయర్ కింద లక్ష ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టుకు డిజైన్ చేశారు. నకిరేకల్ నియోజకవర్గంలోని కట్టంగూరు, నార్కట్పల్లి, చిట్యాల, శాలిగౌరారం మండలాల్లో 65 వేల ఎకరాలకు, నల్గొండ నియోజకవర్గంలో 24 వేల ఎకరాలకు, మునుగోడులో 10,270 ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టుకు ప్రణాళిక రూపొందించారు.ఆ తర్వాత వివిధ కారణాల ద్వారా ఈ ప్రాజెక్ట్ ఆలస్యమవుతూ వచ్చింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.699 కోట్ల పరిపాలన ఆమోదం లభించగా.. సాంకేతిక అనుమతులు రూ.535 కోట్లకు వచ్చింది. ఉమ్మడి ఏపీ, ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వాలు కలిపి ఇప్పటి వరకు సుమారు రూ.400 కోట్లు ఖర్చు పెట్టాయి. ఈ ఏడాది ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ప్రాజెక్టులో కదలిక వచ్చింది. తాజాగా.. మెటార్ల ట్రయల్ రన్ విజయవంతం కాగా.. మరికొనని రోజుల్లో కాల్వలు నిర్మాణం పూర్తి కానుంది. అన్ని సవ్యంగా జరిగితే.. మరికొద్ది రోజుల్లో రిజర్వాయర్‌లోకి పూర్తి స్థాయిలో నీరు రానుంది.

# ఒక డెడ్ బాడీ.. వంద అనుమానాలు

**విజయవాడ:**

ఒక డెడ్ బాడీ వంద అనుమాలు.. కాలిపోయిన స్థితిలో బీటెక్ విద్యార్థి అనుమానాస్పద మృతి.. బర్త్డే పార్టీ సెలెబ్రేషన్ లో పాల్గొన్న తెల్లారే అనంత లోకాలకు.. పెట్రోల్ బంక్ సీసీ టీవీలో ఒంటరిగా బైక్ పై బోటిల్ లో పెట్రోల్ తీసుకుని వెళ్తున్నట్లు రికార్డ్ అయినా దృశ్యాలు.. ఐ థింక్ థిస్ ఇజ్ మై లాస్ట్ డే అంటూ చివరి స్టేటస్.. స్టేటస్ పెట్టిన తెల్లవారే విజయవాడ నగరు శివార్లో కాలిన స్థితిలో దొరికిన జీవన్ డెడ్ బాడీ.. తండ్రి కట్టామని ఇచ్చిన ఈఎంఐ డబ్బులు వాడుకోవటమే ఆత్మహత్యకు కారణం అంటున్న పోలీసులు..? నిజంగానే ఆత్మహత్య లేక వేరే కోణం ఏదైనా ఉందా లెట్స్ వాచ్ థ స్టోరీ.. తోట్లవల్లూరు కు చెందిన జీవన్ ఫ్యామిలీ కొద్దికాలంగా విజయవాడలో వుంటున్నారు తండ్రి సుధాకర్ వాచ్ మెన్ కాగా?తల్లి హౌస్ వైఫ్ .. ఇక జీవన్ వన్ టౌన్ పొట్టి శ్రీరాములు కాలేజ్ లో బిటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు. మంగళవారం రాత్రి ఇంటి నుండి పార్టీ ఉందంటూ వెళ్లినా జీవన్ తెల్లవారే కాలి శవమై కనిపించడు?ఆ రోజు అర్ధరాత్రి రెండు గంటల సమయంలో తల్లికి ఫోన్ చేసి ఇక నేను మీకు భారం కాను,నాన్న జాగ్రత్త ,నావల్ల మీరు ఇబ్బంది పడకండి అని చెప్పి ఫోన్ పెట్టేసాడు.. అనుమానం వచ్చిన తల్లి ఏమైందిరా ఏమన్నా అప్పులు ఉన్నాయా అని అడిగింది.. ఎం లేదంటూ ఫోన్ పెట్టేసిన జీవన్ ఇక ఫోన్ ఎత్తలేదు ?ఈలోపే తెల్లవారింది పోలీసుల నుండి జీవన్ చనిపోయాడంటూ వార్త రానే వచ్చింది దాంతో తల్లి తండ్రులు ఆస్పత్రి వద్ద గుండెలు పగిలేలా రోధించారు?స్నేహితులే ఏదో చేసారంటూ తండ్రి ఆరోపించాడు.ఈ కేస్ లో మొదటి నుండి పోలీసులు సైతం మర్డర్ గానే భావించారు అదే విధంగా మొదట మర్డర్ కేస్ గా నమోదు చేసారు.. కానీ అంతలోపు మరో కోణం వెలుగులోకి వచ్చింది?తండ్రి కట్టమని ఇచ్చిన 12 వేల ఈఎంఐ డబ్బులు కట్టకుండా తానా సొంతానికి వాడుకున్నట్లు దాని వాళ్ళ తండ్రి గట్టిగా మందలించాడని తల్లి పోలీసుల విచారణలో చెప్పింది.. తండ్రి మందలింపుతో మనస్తాపానికి గురైన జీవన్ ఇంట్లోచి వెళ్ళిపోయి రెండు రోజుల తర్వాత ఇంటికి వచ్చి మళ్ళీ పార్టీ ఉందంటూ బయటకు వెళ్ళాడు.. ఆలా వెళ్లినా జీవన్ మళ్ళీ ఇంటికి రాలేదు.. ఇంట్లోంచి వెళ్లిపోయిన రెండు రోజులు జీవన్ స్నేహితులతోనే ఉన్నాడు.. బర్త్డే పార్టీ తర్వాత కూడా స్నేహితుల తోనే ఉన్న జీవన్ హ్యాపీ బర్త్డే శ్యామ్ అంటూ వీడియో చేసి ఇన్స్టాగ్రామ్ స్టేటస్ లో కూడా పెట్టాడు ?పార్టీ లో కూడా బాగానే ఉన్నాడు.. పార్టీ అయిపోయాక సడన్ గా ఏదో ఫోన్ వస్తే స్నేహితుడి బండి తీసుకుని బయటకు వెళ్ళినట్లుగా చెప్తున్నారు స్నేహితులు.. జీవన్ కు ఎలాంటి అప్పులు లేవని ఇంట్లో ఈఎంఐ డబ్బులు వాడుకోవటంతో వాళ్ళ నాన్న తిట్టాడని చెప్తున్నారు.. బండి అడిగి వెళ్ళినా కొద్దీ సేపటికే ఐ థిక్ థిస్ ఇజ్ మై లాస్ట్ డే అంటూ స్టేటస్ పెట్టడంతో అది చుసిన మరో స్నేహితుడు సరదాగా అనుకుని తొక్కలే అని రిప్లై పెట్టాడు దాంతో ఈ రాత్రికి నీకే తెలుస్తుందిలే అని మెస్సేజ్ పెట్టాడు జీవన్..మరో పక్క జీవన్ బైక్ పై ఒంటరిగా వెళ్తూ బోటిల్ లో 100 రూపాయల పెట్రోల్ కొట్టించుకున్నట్లు సీసీ కెమెరాలో రికార్డ్ అయింది.. బోటిల్ లో పెట్రోల్ కొట్టాం అన్న సారె బైక్ మధ్యలో ఆగిపోయిందని చెప్పి మరి బోటిల్ లో పెట్రోల్ కొట్టించుకుని తీసుకుని వెళ్ళాడు జీవన్.. ఇక పెద్దపులిపాక వరకు ఎదో పని మీద ఒంటరిగా వేగంగా వెళ్తున్నట్లు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి.. వీటితో పాటు ఘటన స్థలం వద్ద జీవన్ బైక్,సెల్ ఫోన్ దొరికాయి.. చనిపోయిన తీరు ,తల్లికి చేసిన ఫోన్ ,పెట్టిన స్టేటస్ తప్పా వేరే ఆధారాలేవీ పోలీసులకు లభ్యం కాలేదు.. ఆత్మహత్య అని బలపడేలా అన్ని ఆధారాలు దొరకడంతో అందరిని విచారించి ఆత్మహత్య గానే నిర్ధారించారు పోలీసులు.. వ్యసనాలకు బానిసై అప్పులు చేసి ఇఓఎ డబ్బులు వాడుకోవటం తండ్రి తిట్టడంతో మనస్థాపానికి గురై తనకు తానుగా పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నట్లుగా తేల్చారు.పోలీసులు ఆత్మహత్య అని తేల్చినప్పటికీ ఈ కేస్ లో తల్లి తండ్రులే అనుమానం వ్యక్తం చేస్తున్నారు..కేస్ క్లోజ్ చేసాం అని పోలీసులు మీడియా కు చెప్పినప్పటికీ హత్య కోణంలో ఇంకా విచారిస్తున్నారు.. ఏదైనా గొడవలో స్నేహితులే హత్య చేసారా లేక ప్రేమ వ్యవహారం ఏమైనా ఉందా అనే కోణంలో ఇంకా దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**చిత్తూరు**

చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం, పాలకూర సమీపాన 140 జాతీయ రహదారిపై లారీని ఢీకొన్న కారు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. బెంగళూరు చెందినభక్తులు తిరుమల దర్శనానంతరం స్వస్థలానికి వెళుతున్నప్పుడు పూతలపట్టు సమీపాన పాలకూర వద్ద ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న లారీని వెనుకవైపు కారు ఢీకొనడంతో లారీ సుమారు 200 మీటర్ల వరకు కారును లాక్కెళ్లింది. తరువాత ఏదో ప్రమాదం జరిగిందని గుర్తించిన లారీ డ్రైవర్ వాహనాన్ని ఆపాడు. కారులో ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. 108 వాహనం ద్వారా గాయపడిన వారిని పూతలపట్టు పోలీసులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఏనుగుల దాడిలో ఇద్దరు మృతి

**కుప్పం**

చిత్తూరు జిల్లా కుప్పం మండలం, మల్లానూరు పంచాయతి లో ఏనుగులు దాడి ఒక మహిళ మృతి చెందింది. పర్తిచేను గ్రామానికి చెందిన దేవేంద్ర భార్య ఉషా(36)రోజు ట్రైన్ లో మల్లానూరు నుండి బెంగళూరుకు పనికెళ్లేది. యధావిదిగా ట్రైన్ ఎక్కడానికి, తమగ్రామంనుండి తనతో పాటు మరో ఇద్దరు మహిళలతో కలిసి వెళ్లింది, రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో ఏనుగులు దాడి చేయడంతోఇద్ధరు మహిళలు గాయాల తో తప్పించుకున్నారు. ఉషా ఏనుగులుదాడిలో అక్కడికక్కడే మరణించినది. మృతురాలికి ముగ్గురు పిల్లలు, భర్త చనిపోయాడు. రెవెన్యూ మరియు అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపడుతున్నారు. మల్లానూరు పంచాయతి సప్పానికుంట గ్రామానికి చెందిన శివలింగం కుడా ఏనుగుల దాడి మృతి చెందాడు.

## ద్వారకా తిరుమలలో భారీ వర్షం

**ఏలూరు**

ఏలూరు జిల్లా భీమడోలు, ద్వారకా తిరుమలలో శుక్రవారం ఉదయం భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. వందల విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకూలాయి. పి.కన్నాపురంలో చెట్టుకొమ్మ కూలి ఆదిలక్ష్మి అనే మహిళ మరణించిందని సమాచారం. పలుచోట్ల ఇంటి పైకప్పులు ఎగిరిపోయాయి. ఆటోలు కొట్టుకుపోయాయి. మరోవైపు ఎగువన కురుస్తున్న వర్షాలతో గోదావరిలో నీటి ప్రవాహం పెరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. 127 విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. సుమారు 3 గ్రామాల్లో విద్యుత్ కు అంతరాయం కలిగింది.

## బీజేపీ భారీ ర్యాలీ

**మచిలీపట్నం**

ప్రజా చార్జి షీట్ పేరిట బి.జే.పి. బందరు నియోజక వర్గ ఇంఛార్జి ,ప్రముఖ న్యాయవాది సోడిశెట్టి బాలాజీ ఆధ్వర్యంలో బందరు కొనేర్ సెంటర్ నుండి ఆర్ పేట పోలీస్ స్టేషన్ వరకు భారి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. పోర్టు పనులు అంటూ ప్రజా ధనం వృధా చేస్తున్నారు. రైతు సమస్యలు పరిష్కరించరా ? శుక్రవారం నుండి ఆదివారం వరకు వినూత్న రీతిలో బి.జే.పి.ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మట్టి మాఫియా, వై.సి.పి. నాయకుల అవినీతిపై పోరాటం చేస్తామని వెల్లడించారు.

## ఇంటర్మీడియట్ లో చేరే వారికి షెడ్యూల్ ఖరారు

**అమరావతి**

రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ లో చేరే వారికి మొదటి విడత షెడ్యూల్ ను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వరకు మొదటి విడత ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈనెల 26 నుంచి జూన్ 24 వరకు మొదటి విడత ప్రవేశం ప్రక్రియ జరుగుతుంది. జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. ఈ ప్రవేశాలలో బాలికలకు 33.33శాతం సీట్లు కేటాయించినట్టు ఉన్నత విద్యా మండలి విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

## బడా బాబులకు ఈడీ నోటీసులు

**హైదరాబాద్**

హైదరాబాద్‌లో బడా బాబులకు ఈడీ నోటీసులు అందాయి. లగ్జరీ కార్ల కొనుగోలుదారులపై ఈడీ నిఘా పెట్టింది. టాక్స్ చెల్లించని వ్యాపారులపై విచారణ నిర్వహించారు. కోట్ల విలువైన కార్లను బినామీ పేర్లతో కొనుగోలు చేసినట్లు ఈడీ అనుమానం వ్యక్తం చేసింది. లగ్జరీ కార్లు కొని వ్యాపారులు పన్నులు ఎగ్గొట్టారు. చికోటి ప్రవీణ్, నసీర్, మోసీన్‌కు ఈడీ నోటీసులు అందజేసింది. ఈ నెల15వ తారీఖున చికోటి ప్రవీణ్‌ను ఈడీ విచారించునుంది.

## రోగి మృతి..బంధవుల అందోళన

**అనకాపల్లి**

అనకాపల్లి జిల్లా మునగపాక మండలం ఎన్టీఆర్ కోలనీలో నివసిస్తున్న మల్ల కిరణ్ సంతోష్ (32) త మూడు రోజుల క్రితం పాయిజన్ తీసుకోవడంతో అనకాపల్లి ఉషా ప్రైమ్ హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు. శుక్రవారం ఉదయం సంతోష్ మృతి చెందాడు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మృతి చెందాడని బంధువుల ఆరోపణ చేస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఉషా ప్రేమ హాస్పిటల్ ముందు బంధువులు గ్రామస్తులు బైఠాయించి ధర్నా నిర్వహిస్తున్నారు.

# వెల్లంపల్లి వర్సెస్ కొట్టు సత్యనారాయణ

**విజయవాడ :**

దేవాదాయ శాఖలో ప్రతి వ్యవహారం మంత్రి వర్సెస్ మాజీ మంత్రి అన్నట్టుగానే తయారవుతోంది. దుర్గగుడిలో ఆధిపత్యం కోసం జరుగుతున్న ఈ వర్గపోరు తాజాగా ఉద్యోగి నగేష్ అరెస్టుతో తెరమీదకు వచ్చింది. సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న వాసా నగేష్‌ను ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఇటీవల ఏసీబీ అరెస్టు చేసింది. గతంలో ద్వారకా తిరుమలలో ఉద్యోగం చేసినపుడు కూడా నగేష్ పై పలు ఫిర్యాదులు వచ్చి శాఖాపరమైన చర్యలు తీసుకున్న చరిత్ర ఉంది. అలాంటి వ్యక్తికి గుడిలో కీలక బాధ్యతలు ఎలా ఇచ్చారన్నది క్వశ్చన్. పాలక మండలి సమావేశంలో చర్చించి.. నగేష్‌కు బాధ్యతలు ఇవ్వవద్దని ఈఓ భ్రమరాంభకు చెప్పినా.. ఆమె అస్సలు పట్టించుకోలేదన్నది బోర్డ్ సభ్యుల ప్రధాన ఆరోపణ. ఇక్కడి వరకు పాలకమండలి వర్సెస్ ఈఓగా మాత్రమే నడిచిన వ్యవహారం సీన్ కట్ చేస్తే సీఎంవోకి చేరింది. ఈవో భ్రమరాంభ అవినీతిపై విచారణ జరిపించాలని పాలకమండలి ఛైర్మన్ రాంబాబు సీఎం జగన్ ను కలిసి వినతిపత్రం ఇవ్వటం ఆలయ వర్గాల్లో తీవ్ర చర్చకు కారణమైంది. ఛైర్మన్ మీడియా సమావేశం పెట్టి మరీ? ఈఓపై విచారణకు డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ మంత్రిగా కొట్టు సత్యనారాయణ ఉన్నప్పటికీ పాలకమండలి ఆయనకు ఫిర్యాదు చేయలేదు. కమిషనర్ కు కూడా చెప్పకుండా నేరుగా సీఎంకి వెళ్ళడం కలకలం రేపింది. పాలకమండలి ఛైర్మన్ రాంబాబు? మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ వర్గంగా ఉన్నారు. వెల్లంపల్లి కనుసన్నల్లోనే కొత్త పాలక మండలి ఏర్పాటైంది. తన నియోజకవర్గ పరిధిలో ఉన్న దుర్గగుడిపై ఆధిపత్యం కోసం వెల్లంపల్లి, ఆ శాఖ మంత్రిగా ఉన్న కొట్టు సత్యనారాయణ మధ్య కోల్డ్ వార్ జరుగుతోంది. ఇదే టైంలో ఉద్యోగి నగేష్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్ట్ కావటంతో వెల్లంపల్లి వర్గం టైం చూసి దెబ్బకొట్టిందట. నగేష్ దగ్గర భారీగా ఆస్తులు పట్టుబడటంతో.. పాలకమండలి నేరుగా సీఎంకు ఫిర్యాదు చేయటం, ఈఓపై విచారణ చేయాలనటం ద్వారా మంత్రిని ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరుగుతోందట. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న తనను కాదని? దుర్గగుడి ఈఓపై సీఎంకు నేరుగా ఫిర్యాదు చేయటం మంత్రి కొట్టుకు ఆగ్రహం తెప్పించిందట. పాలక మండలి ఏర్పాటైన మూడు నెలలకే బాగా పనిచేయాలన్న అత్యుత్సాహంతో ఉన్నారని కామెంట్ చేశారు కొట్టు. ఆలయంపై ఆధిపత్యం కోసం కాకుండా నియమ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలంటూ పాలకమండలికి చురకలు వేశారు. పాలక మండలి ఫిర్యాదు చేసిన ఈఓ భ్రమరాంభ సమర్థంగా పనిచేస్తున్నారని, తప్పు చేసే ప్రతి ఉద్యోగికి ఈవో బాధ్యులవుతారా అన్నది ఆయన క్వశ్చన్. సీఎంకు ఫిర్యాదు చేసినా ఆయన తిరిగి తన దగ్గరకే పంపి చర్యలు తీసుకోమంటారంటూ వెలంపల్లి వర్గానికి షాక్ ఇస్తున్నారు మంత్రి. దుర్గమ్మ సాక్షిగా జరుగుతున్న ఈ వర్గపోరు ఎటు దారితీస్తుందో? ఎవరు పై చేయి సాధిస్తారో చూడాలి.

# నిరుద్యోగ మార్చ్ లకు బ్రేక్

**హైదరాబాద్:**

తెలంగాణ బీజేపీ నిరుద్యోగ మార్చ్‌కు ఏమైంది కార్యక్రమాన్ని ప్రకటించి నెల రోజులు గడిచినా? కేవలం రెండు జిల్లాల్లోనే జరగడాన్ని ఎలా చూడాలి? అగ్ర నాయకత్వం పిలుపంటే? జిల్లాల్లోని స్థానిక నేతలకు లెక్క లేదా? లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అసలు తెలంగాణ కమలదళం మనసులో ఏముంది? లెట్స్‌వాచ్.టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలని, నష్టపోయిన అభ్యర్థులకు తలో లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది తెలంగాణ బీజేపీ. ఇదే డిమాండ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తోంది. అందులో భాగంగా? ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ మార్చ్ నిర్వహించాలని డిసైడ్ అయింది. ఆ విషయాన్ని ప్రకటించి నెల రోజులు దాటింది. ఏప్రిల్ మొదటి వారంలో కార్యక్రమం నిర్వహించాలని అనుకున్నారు. కానీ?ఇంతవరకు జరగ లేదు. వివిధ కారణాలతో ఆలస్యం అవుతోందని పార్టీ నేతలు చెబుతున్నా?ఫలానా కారణం అన్నది ఎవరికీ క్లారిటీ లేదట. అసలు ఆ క్లారిటీ ఇచ్చే నాయకులే కరవయ్యారట. ముందు అనుకున్న ప్రకారం ఏప్రిల్‌లో కేవలం రెండంటే రెండే? ఉమ్మడి వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కార్యక్రమాలు జరిగాయి. మరి ఆ మిగతా 8 ఉమ్మడి జిల్లాల సంగతి ఏంటంటే మాత్రం ఎవరి దగ్గరా ఆన్సర్ లేదు. స్థానిక నేతల మధ్య సమన్వయం లేక పోవడం, పార్టీ వరుస కార్యక్రమాలు ఇవ్వడంతో ఊపిరి సలపని పనిలో ఉన్నారట. అదే టైంలో ఇంత పెద్ద ప్రోగ్రాం నిర్వహణ పై జంకుతున్నారట జిల్లాల బీజేపీ నాయకులు. పైగా ఒకదాని వెంబడి ఒకటిగా?కార్యక్రమాలు ఇవ్వడం మీదా విసుక్కుంటున్నారట. అన్నిటికీ మించి ఆర్థిక భారాన్ని మోయడానికి ఎక్కువ మంది సిద్ధంగా లేరన్నది అంతర్గతంగా అనుకుంటున్న మాట. ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో చేతి చమురు వదిలించుకోవడం ఎందుకన్నది ఎక్కువ మంది ఆలోచనగా ఉందట. ఇవన్నీ కలగలిపి నిరుద్యోగ మార్చ్ నిర్వహణపై ఆసక్తి కనబరచడం లేదట ఎక్కువ మంది నాయకులు.అదిగో.. ఇగిదో అనుకునే లోపే? కర్ణాటక ఎన్నికలు రావడం, రాష్ట్రానికి చెందిన ముఖ్య నేతలు కూడా అక్కడ ప్రచారంలో పాల్గొనడంతో ఆ ప్రభావం కూడా నిరుద్యోగమార్చ్‌లపై పడిందట. పార్టీ కేంద్ర నాయకత్వం కూడా కర్నాటక ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నందున ముందు వాటి మీద దృష్టిపెట్టి మీ సంగతి తర్వాత చూసుకోండని చెప్పిందట. అసలు దగ్గరి నుంచే ఆ మాత్రం వెసులుబాటు వచ్చిన తర్వాత ఇక తగ్గడం ఎందుకన్నట్టు ప్రస్తుతానికి నిరుద్యోగ మార్చ్‌ను అటకెక్కించారట తెలంగాణ బీజేపీ నేతలు. ఈ నెల 10తో కర్నాటక ఎన్నికలు ముగుస్తాయి కాబట్టి?తర్వాత సంగారెడ్డిలో కార్యక్రమం ఉంటుందని అంటున్నారు కొందరు నేతలు. చూడాలి? అది ఎంతవరకు అమలవుతుందో. మొత్తంగా పార్టీ అగ్రనాయకత్వం ఇస్తున్న వరుస ప్రోగ్రామ్స్‌తో ఉక్కిరి బిక్కిరి అవుతున్నామన్నది తెలంగాణ బీజేపీ నేతల మనోగతంగా ఉంది.

# సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికలో సీఎం కేసీఆర్ రూటు

**హైదరాబాద్ :**



ఎమ్మెల్యేల అవినీతి వల్ల ప్రభుత్వంపై అవినీతి మరక పడటం బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కు కోపం తెప్పిస్తోంది. సంక్షేమ కార్యక్రమాల్లో లబ్ధిదారుల ఎంపికపై ఎక్కడైనా స్థానిక ఎమ్మెల్యేలు, నాయకుల ప్రమేయం లేకుండా చేయాలని నిర్ణయానికి వచ్చారు. జోక్యం చేసుకోవద్దని పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజక వర్గాల ఇంచార్జి ల ద్వారా అధినేత ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నయి. ఎమ్మెల్యేలు, నాయకులే కాదు.. పార్టీలో, ప్ర భుత్వంలో ఎంతటి స్థాయి ఉన్నవారైనా సరే రెకమండ్ చేసిన అంశాన్ని ఖచ్చితంగా పక్కన పెట్టాల్సిందేనని కేసీఆర్ మౌఖికంగా ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను కేసీఆర్ గతంలో ఎమ్మెల్యేలకు ఇచ్చారు. అయితే ఈ అవకాశాన్ని ఆసరా చేసుకుని అధికార పార్టీ ఎమ్మెల్యేలే ఒక్కో దళితబంధు లబ్ధిదారుడి నుంచి రూ.3 లక్షల చొప్పున వసూలు చేశారని, కొన్ని సంఘటన లను ఉటంకిస్తూ అధినేత వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజల్లో వ్యతిరేకత తెచ్చే ప్రమాదం ఉండటంతో పార్టీ పరంగా కఠిన నిర్ణ యాలు తీసుకోవడం మంచిదనే నిర్ణయానికి వచ్చినట్లుగా తెలు?సతోంది. కొద్ది రోజులుగా అన్ని సంక్షేమ కార్యక్రమాలపై సీఎం కేసీఆర్ స్వయం పర్యవేక్షణ మొదలుపెట్టారు. ప్రధానంగా భూ క్రమబద్దీకరణ ప్రక్రియలో ఎమ్మెల్యేల పాత్రకు బ్రేక్ వేశారని చెబుతున్నారు. ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ, పేదల సొంతింటికి రూ.3లక్షల నగదు పారితోషికం లాంటి సంక్షేమ పథకాలను త్వరలో ప్రభుత్వం అమలు చేయనుంది. క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారుల ఆందోళనను దృష్టిలో పెట్టుకుని గత కొద్ది నెలల నుంచి తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 58, 59ను మరోసారి తెరపైకి తీసుకొచ్చింది. వీటి ప్రకారం. ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న పేదలకు నిబం ధనల ప్రకారం వాటిని క్రమబద్ధీకరిస్తారు. ఈ ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా ప్రభుత్వం జాగ్రత్త పడుతోంది. ఆ దిశగా సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం కొంతమంది నాయకులకు విస్మయాన్ని కలిగిస్తున్నప్పటికీ, అవేవీ పట్టించు కోకుండా అల్టిమేటం జారీ చేశారు. ఇప్పటికే చాలామంది ఎమ్మెల్యేలు రకం కాల ఆరోపణలు ఎదుర్కొం టున్నం దున అధికార యంత్రాంగానికే సర్వాధి, కారాలు కట్టబెట్టేలా ముఖ్య మంత్రి నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వం బహిరంగంగా చెప్పడం లేదు కానీ అధికార పార్టీకి చెందిన సుమారు 45 మంది ఎమ్మెల్యేలు ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటు న్నట్లు అధినేత కేసీఆర్ సీక్రెట్ సర్వేలో తేలిందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికలకు ముందు ఇతరత్రా ప్రయోజనాలు పేదలకు సకాలంలో అందాలన్న సంకల్పంతో ముఖ్య మంత్రి స్వయం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పారదర్శకంగా చేయా ల్సిన పనిని కూడా విపక్షాలు రాజకీయం చేస్తూ, ఓట్ల కోసం ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాన్ని నిలువరించేందుకు ఈ నిర్ణయం తప్పనిసరిగా మారిందని చెబుతున్నారు. కేసీఆర్ నిర్ణయం అధికారికం కాకపోవడంతో ఎమ్మెల్యేలు నోరు మెదపలేకపోతున్నారు.

## కేసీఆర్ వి నియంత నిర్ణయాలు

**హైదరాబాద్**

చెవిటోని ముందు శంఖం ఊదినట్లు.. సలహాలు తీసుకోనోడికి సలహాదారులు ఎందుకో నని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల వ్యాఖ్యానించారు. - నియంత నిర్ణయాలతో తెలంగాణను భ్రష్టు పట్టించాడు కేసీఆర్. ఒంటెద్దు పోకడతో తెలంగాణను సర్వనాశనం చేశాడు కేసీఆర్. ప్రజల గోస వినే కమిషన్లకు ఆఫీసర్లు లేరు కానీ దొరకు దోచిపెట్టే సలహాదారులను పక్కనచేర్చుకున్నాడని ఆరోపించారు. తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు లేవు కానీ పక్కరాష్ట్రాల మందికి లక్షలు జీతమిచ్చి మేపుతున్నాడు. తెలంగాణ ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి పని చేస్తున్నారు. వీళ్ళు రుణమాఫీ అమలు చేయమని సలహా ఇచ్చేవాళ్లా? లక్షా 91వేల ఉద్యోగాలు భర్తీ చేయమని సలహా ఇచ్చేవాళ్లా? పేదలకు ఇండ్లు కట్టి ఇవ్వమని సలహా ఇచ్చేవాళ్లా? రైతుబీమా అమలు చేయమని సలహా ఇచ్చేవాళ్లా? పోడు పట్టాలు, నిరుద్యోగ భృతి ఇవ్వమని సలహా ఇచ్చేవాళ్లా? ఇచ్చేవాళ్లు అయితే వీళ్ళు ఎందుకు ఇవ్వలేదు? కేసీఆర్ ఎందుకు పట్టించుకోలేదు? సమాధానం చెప్పండి కేసీఆర్ అని నిలదీసారు.

## ఇది ప్రజా విజయం

**విజయవాడ**

జీవో నెంబర్ 1 పై ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రజల విజయమని ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. జీవో నెంబర్ 1 పై కాంగ్రెస్ తరపున హై కోర్టు లో న్యాయ పోరాటం చేశాం.సీనియర్ కౌన్సిల్ జంధ్యాల రవి శంకర్ బలంగా వాదనలు వినిపించారు. జీవో నెంబర్ 1 ద్వారా ప్రజల హక్కులను కాలరాసే ప్రయత్నం ఎపి ప్రభుత్వం చేసింది. పోలీసు రాజ్యం ద్వారా

ప్రజా సంఘాల,ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కులని అనుకోవడం సరికాదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు గౌరవం ఇవ్వాలి.

వైయస్ జగన్ ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం ఇకపై కూడా కొనసాగుతుంది. ఎపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలను కోర్టుల్లో, ప్రజా కోర్టుల్లో తప్పని నిరుపిస్తం. ఈ పోరాటం కొనసాగుతుందని అయన అన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ లో ఐదుగురు అరెస్టు

**రాచకొండ**

వనస్థలిపురం, సరూర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలలో రెండు ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ రాకెట్లను ఎల్బీనగర్ ఎస్ఓటి పోలీసులు గుర్తించారు. ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కోల్కతా నైట్ రైడర్స్ వెర్సెస్ రాజస్థాన్ రాయల్స్ ఐపిఎల్ 2023 మ్యాచ్ క్రికెట్ బెట్టింగ్ జరినట్లు ఎస్ఓటి పోలీసులు తెలిపారు. నిందితుల నుండి 3.5 లక్షలు నగదు 5 సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు.

## తెలుగుదేశం మహానాడుకు భూమి పూజ

**రాజమహేంద్రవరం**

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సమీపంలోని రూరల్ కడియం మండలం వేమగిరి 216వ నెంబరు జాతీయ రహదారి ప్రక్కనగల స్థలంలో ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించే మహానాడుకు ఏపీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు మహానాడు వేదిక వద్ద శుక్రవారం భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మహానాడు నిర్వహణకు తెదేపా సీనియర్ నాయకులు సభ్యులుగా 200 మందితో కూడిన 16 కమిటీలను నియమించామన్నారు. మహానాడు జరిగే అన్ని రోజుల్లోనూ 15 లక్షల మంది ప్రజలు, పార్టీ నాయకులు వచ్చే విధంగా సభా వేదికను తీర్చిదిద్దుతున్నట్లు వారు వెల్లడించారు. భూమి పూజలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి భవాని, రెడ్డి సుబ్రమణ్యం, కేఎస్ జవహర్, జ్యోతుల నవీన్, గన్ని కృష్ణ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## యువకుడి దారుణ హత్య

**కుత్బుల్లాపూర్**



పేట్ బాషీరాబాద్ పియస్ పరిధిదిలోని పైప్ లైన్ రోడ్ మయూరిబార్ పక్కన ఓ యువకుడు (25)దారుణహత్యకు గురయ్యాడు. మెడ, కళ్ళు, చేతులపై బండరాళ్లతో మోది చంపినట్టు సమాచారం. కేసు నమోదు చేసిన పోలీసులు క్లూస్ టీం తో దర్యాప్తు చేస్తున్నారు.

## చిత్రపూరి కాలనీలో కూల్చివేతలు

**రంగారెడ్డి**

రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్ర పూరి కాలనీ లో అక్రమ నిర్మాణాల పై మునిసిపల్ అధికారులు ఉక్కు పాదం మోపారు. వరుసగా అక్రమ నిర్మాణాలు కూల్చి వేస్తున్నారు. మునిసిపల్ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా బిల్డర్స్ నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించారు. భారీ పోలీస్ బలగాల మద్య కూల్చివేతల పర్వం కొనసాగింది. ఈ నేపధ్యంలో అధికారులకు బిల్డర్స్ కు మద్య తీవ్ర వాగ్వాదం చెలరేగింది. పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది.

# వైకుంఠధామంలో లైబ్రరీలు...

**వరంగల్ :**

మానవుడి జీవిత గమనంలో చివరి మజిలీ చావు. ఎన్నో కష్టసుఖాలను దుఃఖాలకు లోనయి అలసిపోయిన శరీరం చివరకు స్మశానవాటికకు చేరుకుంటుంది. అటువంటి అంతిమ సంస్కారాలు గౌరవప్రదంగా జరిగేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతి మనిషి ఆఖరి ప్రయాణం ప్రశాంతంగా ముగిసేందుకు వైకుంఠ ధామాలను అద్భుతంగా తీర్చిదిద్దుతోంది. రాష్ట్రంలోని స్మశాన వాటికల రూపు రేఖలను మార్చేందుకు చర్యలు చేపట్టింది.అందులో భాగంగా వరంగల్ పట్టణంలో పంచభూత వైకుంఠధామాన్ని నిర్మించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ. 4.50 కోట్ల వ్యయంతో స్మశాన వాటికను అద్భుతంగా తీర్చిదిద్దారు. సకల హంగులతో ఈ స్మశాన వాటిక రూపుదిద్దుకుంది. పేరుకు తగ్గట్లే గాలి, నీరు, ఆకాశం, భూమి, అగ్ని ఇలా పంచభూతాల సమ్మేళంగా స్మశాన వాటికను అభివృద్ధి చేశారు.అక్కడ ఉన్న స్మశాన వాటిక స్థానంలో నూతనంగా ఈ స్మశాన వాటికను నిర్మించారు. పార్కులను తలపించేలా పచ్చని పచ్చిక బయలు, విశాలమైన స్థలంలో స్మశాన వాటిక రూపుదిద్దుకుంది. వెయిటింగ్ హాల్స్, లైబ్రరీ, లాకర్ రూమ్‌లు, లైటింగ్, సీసీ కెమెరాలు, సోలార్ ఫెన్సింగ్‌తో స్మశాన వాటికను అద్భుతంగా నిర్మించారు. ప్రత్యేక దహన వాటికలు, దహనం చేసేందుకు వాడే కర్రలు స్టోర్ చేయటానికి స్పెషల్ రూమ్స్, స్నానపు గదులు, వాష్‌రూమ్స్, బట్టలు మార్చుకునే గదులు ఇలా ప్రతి ఒక్కటి నిర్మించారు. పార్కింగ్ స్థలంలో పాటు ఓపెన్ ప్లేస్‌లో చెట్లను నాటారు.ఈ స్మశాన వాటికను ఐటీ మంత్రి కేటీఆర్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ తదితరులు ప్రారంభించారు. అనంతరం వైకుంఠదామాన్ని మంత్రులు పరిశీలించారు. అంత్యక్రియలు కూడా సంస్కారవంతంగా జరగాలని అందుకే వైకుంఠదామాలు నిర్మిస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు.

# మహిళపై దాడి చేసిన ఎస్ఐ అనిల్ సస్పెండ్..

**హైదరాబాద్ :**

బస్సులో మహిళపై దాడి చేసిన ఆరోపణలపై జగిత్యాల రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ. అనిల్ కుమార్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. బుధవారం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేసిన అధికారులు.. గురువారం అనిల్ కుమార్ ను సస్పెండ్ చేశారు. విచారణ నివేదిక ఆధారంగా ఎస్ఐ అనిల్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే అనిల్ పై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బుధవారం కరీంనగర్ నుంచి జగిత్యాల వెళ్తుండగా టీఎస్ఆర్టీసీ బస్సులో సీటు విషయంలో అనిల్‌కుమార్ భార్య.. షేక్ ఫర్హా అనే మహిళ గొడవపడ్డారు. ఈ సంఘటన గురించి ఎస్ఐ భార్య.. అతనికి ఫోన్ లో చెప్పింది. దీంతో బస్సు జగిత్యాలకు చేరుకోగానే ఎస్ఐ.. బస్సును ఆపారు. అనంతరం ఎక్కి ఫర్హాను ప్రశ్నించారు. ఈ ఘటనను పర్హా తన మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేస్తుండగా.. పర్హా నుంచి ఫోన్ లాక్కున్న ఎస్ఐ ఆమెపై దాడి చేశారు. అనంతరం ఫర్హాతోపాటు ఆమె తల్లిపై పోలీసులు దాడి చేసినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు.బాధితులు జగిత్యాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఎస్సై అనిల్ ఓవరాక్షన్‌పై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సైతం సీరియస్ అయి.. చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరారు.బాధితులు ఎస్పీ ఎ భాస్కర్‌ను కలవడంతో విచారణకు ఆదేశించారు. ఎస్ఐ, అతని భార్య, మరో కానిస్టేబుల్‌పై ఐపీసీ సెక్షన్ 290, 323, 341 కింద కేసు నమోదు చేసిన అధికారులు వెంటనే దర్యాప్తు చేపట్టారు. విచారణ నివేదిక ఆధారంగా గురువారం ఐజీ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

# పత్తిరైతును కలిసిన లోకేష్

**నందికొట్కూరు**

టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గం కృష్ణారావుపే ఎటలో కొనసాగింది. అక్కడి పత్తిరైతును లోకేష్ కలిసి ఆయన సాధకబాధకాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు మంగలి సాయిబాబు మాట్లాడుతూ నాకున్న 3.5ఎకరాల్లో పత్తిపంట వేస్తున్నాను. నాలుగేళ్లుగా వరుస నష్టాలే వస్తున్నాయి. లక్షరూపాయలు ఖర్చువుతుంటే కనీసం పెట్టుబడులు కూడా రావడం లేదు. అకాల వర్షాల వల్ల పంట దెబ్బతింటే ఇటువైపు ముఖం చూపించిన వారు లేరు. ప్రభుత్వం నుంచి విత్తనాలు, పంటల బీమా, సబ్సిడీలు ఏవీ రావడం లేదు.నకిలీ విత్తనాల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నాం. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఆత్మహత్యలే శరణ్యమని అన్నారు.
నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కల్తీ విత్తనాల మాఫియా పేట్రేగిపోతోంది. జగన్ అధికారంలోకి వచ్చాక అప్పుల పాలై 3వేలమందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతుల సగటు అప్పులో ఆంధ్రప్రదేశ్ జాతీయస్థాయిలో మొదటిస్థానంలో ఉంది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కల్తీ విత్తనాల మాఫియాపై ఉక్కుపాదం మోపుతాం. ఎపి సీడ్ కార్పొరేషన్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సరఫరా చేస్తాం.
పెట్టుబడులు తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని అన్నారు. .


# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి వేముల

**నిజామాబాద్**

బడాపహాడ్ దర్గాకు వెళ్తుండగా చందూర్ శివారులో మానాలకు చెందిన భక్తులతో వెళ్తున్న డిసిఎం బోల్తాపడి సుమారు 30మంది గాయపడ్డట్లు సమాచారం. బాధితులు ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద ఘటన గురించి తెలిసిన వెంటనే మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పందించారు. ప్రమాదం పట్ల మంత్రి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా వైద్యులను, ఉన్నతాధికారులను అదేశించారు. శుక్రవారం ఉదయం మంత్రి నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించారు.

# బాధ్యతలను స్వీకరించిన సోమేష్ కుమార్

**హైదరాబాద్**



ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుగా సోమేష్ కుమార్ శుక్రవారం ఉదయం సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన సలహాదారుగా 6వ అంతస్తులో కేటాయించిన ఛాంబర్లో అర్చకులు పూజలు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన తరువాత సోమేష్ కుమార్ కు సచివాలయంలోని అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి రాష్ట్రానికి సేవ చేసే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రికి ముఖ్య సలహాదారు సోమేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆగని రియల్ మాయలు

**మెదక్:**

ఎవరి భూములు? ఎవరు అమ్మేస్తున్నారు? రెవెన్యూ రికార్డుల్లో ఎవరి పేరిట ఉన్నాయి? క్షేత్ర స్థాయిలో ఎవరి ఆధీనంలో ఉన్నాయి? .. ఇవన్నీ పక్కన పెట్టేసి రైతుల నుంచి భూములు ఇంకా కొనుగోలు చేయకముందే వందల ఎకరాల లే అవుట్లు అంటూ మార్కెటింగ్ చేస్తున్నారు. కనీసం వారికి అడ్వాన్స్ అమౌంట్ కూడా చెల్లించకుండానే అమ్మేందుకు మార్కెటింగ్ చేస్తున్నారు. జనం నుంచి సొమ్ము వసూలు చేయడం, వారి డబ్బుతోనే భూములను కొనుగోలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.పైసా ఖర్చు, పెట్టుబడి లేకుండా కొన్ని కంపెనీలు రియల్ ఎస్టేట్ మార్కెట్ ని ఏలేస్తున్నారు. రూ.లక్షల్లో పెట్టుబడి పెట్టండి. ఏడాదిలో పెట్టుబడి తిరిగి తీసుకోండంటూ అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు. వాళ్లకు సంబంధం లేని భూములపైనా వెంఛర్లు వేస్తున్నారు. ఐతే క్షేత్ర స్థాయిలో రాళ్లు పాతితే ఎక్కడేం ఉంది? ఎక్కడ ఏ రైతు భూమి? అక్కడి పరిస్థితులేమిటి? అనేది అర్ధమయ్యేది. అన్నీ కాగితాల్లోనే చూపిస్తున్నారు. బ్రోచర్లలో కలల ప్రపంచాన్ని చూపిస్తున్నారు.
సంగారెడ్డి జిల్లా సదాశివపేట ఏరియాలో 100 ఎకరాల్లో డీటీసీపీ వెంచర్ వేశామంటూ రోహిత్ కన్‌స్ట్రక్షన్ పేరిట జోరుగా ప్రచారం చేస్తున్నారు. కస్టమర్లను ఆకట్టుకునే రీతిలో పెట్టుబడికి ఏడాది తిరగకుండానే సొమ్ము గ్యారంటీ అంటూ నమ్మిస్తున్నారు. ఎకరం ల్యాండ్ ని మీ పేరిటే రిజిస్ట్రేషన్ చేస్తాం.. డెవలప్ చేసిన తర్వాత 1500 గజాల జాగ ఇస్తాం. ఫామ్ ల్యాండ్ కావాలంటే 2904 గజాల స్థలం ఇచ్చేస్తామంటున్నారు. ఐతే ఇదంతా అప్పటికప్పుడేం కాదు. 14 నెలల తర్వాత మాత్రమే మీ ల్యాండ్ సొంతమవుతుంది. ఈ విషయాలేవీ అర్ధమయ్యేటట్లు చెప్పరు. ఇప్పుడు ప్రీ లాంచ్ ఆఫర్ అంటూ కస్టమర్లకు ఫోన్లలో మాయాప్రపంచాన్ని చూపిస్తున్నారు. ది బొటానికల్ ఎకో లివింగ్ స్పేసెస్ లో పెట్టుబడి పెట్టండి. ప్రీలాంచ్ ఆఫర్ కింద స్వాగతం పలుకుతున్నాం. డీటీసీపీ ప్లాట్ గజానికి రూ.4666 మాత్రమే. ఫామ్ ల్యాండ్ గజానికి రూ.2400 మాత్రమే. 105 ఎకరాల ప్రెస్టిజియస్ మెగా ప్రాజెక్టు చేపట్టాం. ఎక్కడో కాదు.. ముంబాయి హైవేకి నాలుగు కి.మీ. దూరం. సదాశివపేటకి దగ్గర బుధేరాలోనే ఉన్నది.ఇది డీటీసీపీ ప్రతిపాదిత లే అవుట్. ఫామ్ ప్లాట్లు కూడా ఆర్కిటెక్చరల్ వ్యాల్యూస్, ఆల్ట్రా మోడరన్ ఎమినిటీస్ కల్పిస్తున్నాం. 50 ఎకరాల డీటీసీపీ లే అవుట్, మరో 50 ఎకరాలు ఫామ్ ప్లాట్స్. ఇందులో షార్ట్ టెర్మ్, మిడ్ టెర్మ్, లాంగ్ టెర్మ్ ఆదాయ మార్గాలు ఉన్నాయి. ఎన్నెన్నో సదుపాయాలు కల్పిస్తాం. మునిపల్లి మండల కేంద్రానికి కి.మీ. దూరంలోనే ఉన్నది. సదాశివపేటకు 5 నిమిషాలు, నిమ్స్ కి 8 కి.మీ. దూరమే. అరగంటలో ఐటీ హైదరాబాద్?కి చేరుకోవచ్చునంటూ ది బొటానికల్ ఎకో లివింగ్ స్పేసెస్ పేరిట రోహిత్ కన్ స్ట్రక్షన్స్ అనే సంస్థ చేపట్టిన ప్రాజెక్టుగా ప్రచారం చేస్తున్నారు.
రూ.70 లక్షలు పెట్టుబడి పెడితే ఎకరం స్థలం రిజిస్ట్రేషన్. 15 నెలల తర్వాత 1500 గజాల స్థలం ఇస్తారు. ఫామ్ ల్యాండ్ కావాలంటే 24 గుంటలు ఇస్తారు. బై బ్యాక్ ఆఫర్ రూ.1.05 కోట్లు.
రూ.35 లక్షలు పెట్టుబడి పెడితే అరెకరం రిజిస్ట్రేషన్. 15 నెలల తర్వాత 750 గజాల స్థలం ఇస్తారు. ఫామ్ ల్యాండ్ కావాలంటే 12 గుంటలు మాత్రమే. బై బ్యాక్ ఆఫర్ రూ.52.5 లక్షలు
రూ.18 లక్షలు పెట్టుబడి పెడితే ఎంవోయూ+పీడీసీ చేస్తారు. 15 నెలల తర్వాత 375 గజాల స్థలం. ఫామ్ ల్యాండ్ కావాలంటే 6 గుంటలు ఇస్తారు. బై బ్యాక్ ఆఫర్ రూ.27 లక్షలు.
ఎవరైనా కస్టమర్ పెట్టుబడి పెట్టి వెచ్చిస్తే సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పోల్కంపల్లిలోని వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. రోహిత్‌(న్స్ట్రా) కంపెనీ తరపున సింగిరెడ్డి మోహన్ రెడ్డి అనే వ్యాపారి కస్టమర్లకు సేల్ డీడ్ చేస్తున్నారు. ఎకరం స్థలం మార్కెట్ విలువను రూ.2,24,910 మాత్రమే చూపిస్తున్నారు. ప్రచారంలో మాత్రం రూ.75 లక్షలుగా ఉండడం గమనార్హం. పైగా షెడ్యూల్ ఆఫ్ ప్రాపర్టీలో నాలుగు వైపులా కంపెనీ ల్యాండ్ గానే చూపిస్తున్నారు. అంటే ఎటువైపునా రోడ్డు లేవు. భవిష్యత్తులో కంపెనీతో తెగతెంపులు చేసుకుంటే అమ్మకం కుదరదు. బయటి వ్యక్తులెవరైనా వచ్చి ల్యాండ్ కొనుగోలు చేయడం అసాధ్యం. కంపెనీ పెట్టే ఆంక్షలకు బలి కాకతప్పని పరిస్థితి.రైతుల నుంచి భూమి కొనుగోలు చేయడం, డెవలప్ చేయడం.. ఆ తర్వాత డీటీసీపీ లే అవుట్ అనుమతులు తీసుకోవడం.. అన్నీ పూర్తయిన తర్వాత ప్లాట్లు అమ్మొచ్చు. కానీ రోహిత(న్స్ట్రా) అనే కంపెనీ 50 ఎకరాలు కూడా కొనుగోలు చేయలేదు. 100 ఎకరాలను మార్కెట్లో పెట్టింది. ఇదే అంశాన్ని 'దిశ' ప్రతినిధి మార్కెటింగ్ తో ఆరా తీయగా సగమే కొనుగోలు చేసినట్లు చెప్పారు. మిగతా సగం కూడా రైతుల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. సగం డీటీసీపీ, మరో సగం ఫామ్ ల్యాండ్స్ వెంచర్లుగా వివరించారు. 15 నెలల తర్వాతే స్థలాన్ని హ్యాండోవర్ చేస్తామన్నారు. మరి రైతులు వారి పొలాను అమ్మడానికి నిరాకరిస్తే పరిస్థితి ఏంటి? ఆ భూములపై వివాదాలు నెలకొంటే ఎలా? అందుకే ముందస్తు అమ్మకాల వైపు కన్నెత్తి కూడా చూడొద్దని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. తమ భూమి కాకపోయినా మార్కెటింగ్ చేస్తున్న కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మే 14 నుండి 18వ తేదీ వరకు హనుమత్ జయంతి ఉత్సవాలు

**-డయల్ యువర్ ఈవోలో ఎవి.ధర్మారెడ్డి**

**తిరుమల:**

తిరుమలలో మే 14 నుండి 18వ తేదీ వరకు ఐదు రోజుల పాటు హనుమత్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో భక్తులతోను, అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు ఇవి.- తిరుమలలో వేసవిలో రద్దీ ప్రారంభమైదని, రోజుకు శ్రీవాణి, ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300/-, ఎస్ ఎస్ డి, దివ్య దర్శనం టోకెన్లు కలిపి 55 వేలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సర్వదర్శనంలో రోజుకు 10 నుండి 15 వేల మందికి మాత్రమే దర్శనం కల్పించేందుకు అవకాశం ఉంటుంది. కావున దర్శనానికి వచ్చే భక్తులు ఓపికతో ఉండి, టీటీడీకి సహకరిస్తూ స్వామివారి దర్శనం చేసుకోవాలన్నారు.

- హనుమత్ జయంతి ఉత్సవాలలో భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలోని అంజనాద్రి, ఆకాశగంగ, నాదనీరాజనం వేదికలపై అన్నమాచార్య, దాససాహిత్య, హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులతో ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నాం.
- ఐదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో మే 14న తుని తపోవనం శ్రీ సచ్చిదానంద స్వామి, మే 15న కుర్తాలం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానంద భారతిస్వామి, మే 16న కంచి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీవిజయేంద్రసరస్వతి స్వామి, మే 17న శ్రీ అహోబిల మఠాధిపతి శ్రీశ్రీశ్రీ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి, మే 18న పుష్పగిరి మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యాశంకరభారతీతీర్థ స్వామిజీలు అనుగ్రహ భాషణం చేస్తారు.- సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం మే 16న ఉదయం 5.50 నుండి రాత్రి 10.30 గంటల వరకు దాదాపు 18 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగుతుంది. సుందరకాండలోని మొత్తం 2,872 శ్లోకాలను వేద పండితులు పారాయణం చేస్తారు.
- మహేంద్రగిరి పర్వతం నుండి లంకకు వెళ్లి సీతమ్మను కలసి తిరిగి మహేంద్ర గిరిని ఆంజనేయస్వామివారు చేరుకోవడానికి 18 గంటల సమయం పట్టింది, కావున తిరుమల వేదవిజ్ఞాన పీఠంలో ఉదయం 6 నుండి రాత్రి 11 గంటల వరకు దాదాపు 18 గంటల పాటు 67 మంది ప్రముఖ పండితులతో అఖండ పారాయణ యజ్ఞాన్ని నిర్వహిస్తాం.- ఈ మొత్తం కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తాం.- విజయానికి ప్రతీక అయిన సుందరకాండ పారాయణంలో ప్రజలందరూ తమ ఇళ్ల వద్ద నుండే పాల్గొనాలని కోరుతున్నాను.- అంజనాద్రే ఆంజనేయుని జన్మస్థలమని టీటీడీ పండితమండలి పౌరాణిక, చారిత్రక, భౌగోళిక ఆధారాలతో ధ్రువీకరించింది. ఇందుకు సంబంధించిన వివరాలను వివిధ భాషల్లో టీటీడీ అధికారిక వెబ్సైట్లో పొందుపరిచాం.- ఈ విషయం పైన ఎవరికైనా సందేహాలు, అనుమానాలు ఉంటే టీటీడీ పండితమండలిని సంప్రదించవచ్చు.
- 2021 జులై 25వ తేదీన ప్రారంభమైన బాలకాండ పారాయణం మే 15న ముగుస్తుంది. మే 17వ తేదీ నుండి అయోధ్యకాండ పారాయణం ప్రారంభం అవుతుంది.- తిరుమలలో భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాదం కాంప్లెక్స్, ప్రధాన కళ్యాణ కట్ట కాంప్లెక్స్, ఏటీసీ సర్కిల్‌లో పాదరక్షలు భద్రపరుచు కేంద్రాలను ప్రారంభించాం. త్వరలో పిఎసి‘1, 2, 3, నారాయణగిరి క్యూలైన్లు, రాంభగీచా, సుపథం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద ప్రారంభిస్తాం. ఈ కౌంటర్లలో భక్తులకు చక్కగా సేవలందిస్తున్న శ్రీవారి సేవకులను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను.- తిరుమల శ్రీవారి దర్శనానికి అలిపిరి నడక మార్గంలో నడిచివెళ్లే భక్తులకు తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్ వద్ద దివ్య దర్శనం టోకెన్లు జారీ చేస్తున్నాం. ఇక్కడ టోకెన్లు పొందిన భక్తులు అలిపిరి మార్గంలో గాలిగోపురం వద్ద తప్పనిసరిగా స్కాన్ చేయించుకోవాలి. లేనిపక్షంలో స్లాటెడ్ దర్శనానికి అనుమతించబడరు.- శ్రీవారి మెట్టు మార్గంలో వెళ్లే భక్తులకు యధాప్రకారం దివ్యదర్శనం టోకెన్లు 1240వ మెట్టు వద్ద ఇవ్వడం జరుగుతున్నది.- అదేవిధంగా, భక్తులకు తిరుపతిలోని ఆర్టీసీ బస్టాండు ఎదురుగా శ్రీనివాసం, రైల్వే స్టేషన్ ఎదురుగా విష్ణునివాసం, రైల్వే స్టేషన్ వెనుకవైపు గోవిందరాజస్వామి సత్రాల్లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ (ఎస్.ఎస్.డి) టోకెన్లు జారీ చేస్తున్నాం.
శ్రీవారి భక్తులు టిటిడి పేరిట ఉన్న నకిలీ వెబ్‌సైట్ల కారణంగా మోసపోకూడదనే ఉద్దేశంతో టిటిడి ఐటి విభాగం క్షుణ్ణంగా పరిశీలించి 52 నకిలీ వెబ్‌సైట్లను, 13 నకిలీ మొబైల్ యాప్‌లను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.
- పలువురు భక్తులు నకిలీ వెబ్‌సైట్ల ద్వారా టికెట్లు బుక్ చేసుకుని తిరుమలకు వచ్చి ఇబ్బందిపడుతున్నారు. ఇలాంటి నకిలీ వెబ్‌సైట్ల గురించి తెలిస్తే కాల్‌సెంటర్‌కు 155257 అనే నంబరుకు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం.- టిటిడి అధికారిక వెబ్‌సైట్ లో మాత్రమే ఆర్జితసేవలు, దర్శనం, విరాళాలు, వసతి బుక్ చేసుకోవాలని భక్తులను కోరడమైనది.- తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి దర్శనం కోసం విచ్చేస్తున్న భక్తులందరికీ దర్శనం, ఇతర సేవలు అందిస్తున్న టిటిడి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్య, వైద్యరంగాల్లో ఇతోధిక సేవలు అందిస్తోంది.- ఇటీవల విడుదలైన ఇంటర్మీడియేట్, పదో తరగతి పరీక్ష ఫలితాల్లో టిటిడి కళాశాలలు, ఉన్నత పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించాయి. ప్రత్యేక తరగతుల నిర్వహణ, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. ఇందుకు కృషి చేసిన జెఈవో, డిఈవో, ప్రిన్సిపాళ్లు, హెడ్మాస్టర్లు ఇతర బోధనా సిబ్బందిని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను.- తిరుమలలోని ఎస్వీ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను రేమాండ్స్ సంస్థకు చెందిన సింఘానియా ట్రస్టు దత్తత తీసుకుంది. ఈ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మరింత మెరుగుపరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా ట్రస్టు చర్యలు తీసుకుంటోంది. ఇదే స్ఫూర్తితో టిటిడిలోని మరిన్ని పాఠశాలలను దత్తత తీసుకోవడానికి సింఘానియా ట్రస్టు ముందుకు రావడం సంతోషకరమైన విషయం.- ఏజెన్సీ ప్రాంతమైన పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 29 నుంచి మే 4వ తేదీ వరకు మహాసంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంభించాం.- ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవరంలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మే 17 నుంచి 22వ తేదీ వరకు మహాసంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంభిస్తాం.
ల- జమ్మూలోని మజీన్ గ్రామంలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ జూన్ 8న నిర్వహిస్తాం. త్వరలో అహ్మదాబాద్, రాయ్‌పూర్‌లలో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నాం.- ముంబయిలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ నిర్మాణానికి సంబంధించిన ప్లాన్ సిడ్కోకు సమర్పించడం జరిగింది. త్వరలో భూమిపూజ నిర్వహించి ఆలయ నిర్మాణాన్ని ప్రారంభిస్తాం.- తిరుపతిలోని కపిలతీర్థంలో ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మే 14న ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య మిథున లగ్నంలో మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు. ఆ తర్వాత భక్తులకుసర్వదర్శనం ప్రారంభమవుతుంది.
ఏప్రిల్ నెలలో నమోదైన వివరాలు :దర్శనం :- శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య ‘ 20.95 లక్షలు.హుండీ :- హుండీ కానుకలు ‘ రూ.114.12 కోట్లు.లడ్డూలు :- విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య ‘ 1.01 కోట్లు.అన్నప్రసాదం :- అన్నప్రసాదం స్వీకరించిన భక్తుల సంఖ్య ‘ 42.64 లక్షలు.కల్యాణకట్ట :- తలనీలాలు సమర్పించిన భక్తుల సంఖ్య ‘ 9.03 లక్షలు.

ప్రజాతపన
prajathapana.com

# అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సుల దినోత్సవం

**కాకినాడ**

రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బొండా సూర్యారావు మాట్లాడుతూ 1820 మే 12వ తేదీన ఇటలీ లో జన్మించిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినాన్ని నర్సుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. నైటింగేల్ ధనిక కుటుంబంలో పుట్టినా ప్రజలకు సేవ చేయాలనే బలమైన కాంక్షతో నర్సింగ్ వృత్తిని చేపట్టారని అన్నారు. డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ మొదటి ప్రపంచ యుద్ధంలో వేలాదిమంది క్షతగాత్రులైన సైనికులకు ఆమె విశేషమైన




సేవలు అందించారని అన్నారు. ప్రపంచంలోనే మొదటి నర్సింగ్ కళాశాలను స్థాపించి వైద్యరంగంలో నర్సింగ్ వృత్తి ప్రాధాన్యతను నైటింగేల్ తెలిపారని డాక్టర్ అడ్డాల పేర్కొన్నారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప్తి , చింతపల్లి సుబ్బారావు, ఎస్. శ్రీ నగేష్, రేలంగి బాపిరాజు ,ఓం నమశ్శివాయ, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వమంతా వ్యాపించిన తిరుపతి గంగ జాతర

**తిరుపతి**

తిరుపతిలోని శ్రీ తాతయ్యగుంట గంగమ్మకు శుక్రవారం ఉదయం మేయర్ డాక్టర్ శిరీష కుటుంబ సభ్యులతో సారె సమర్పించారు. స్థానిక పెద్దకాపు లేఅవుట్ లోని తన నివాసం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, నగరపాలక ఉపమేయర్లు, కార్పొరేటర్లు, బంధువులు, అభిమానులతో కలిసి ఊరేగింపుగా బయలుదేరారు. కోలాటాలు, డప్పులు, సప్పరాలు సన్నాయి వాయిద్యాల మధ్య, భక్తులు విచిత్ర వేషధారణలతో, కుటుంబ సభ్యులు ఆలయ ప్రదక్షిణ గా వెళ్లి గర్భాలయంలో అమ్మవారికి శేష వస్త్రాలు, పసుపు కుంకుమలతో కూడిన గంగమ్మకు పట్టువస్త్రాలతో సారెను సమర్పించారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వాదాలు అందజేశారు. గంగమ్మ ఆలయ పాలకమండలి చైర్మన్ కట్ట గోపి యాదవ్, ఈవో, అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా మేయర్ మీడియాతో మాట్లాడుతూ మే 9వ తేదీన చాటింపు మొదలైన గంగమ్మ జాతర17వ తేదీ బుధవారం వరకు జరుగనున్న విషయం తెలిసిందే. తిరుపతి గంగజాతర విశ్వమంతా వ్యాపించిన తిరుపతి గంగమ్మ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని తెలిపారు. తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండగ గుర్తిస్తూ, ఇకనుంచి అధికారకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేశారు. తిరుపతి గంగమ్మ జాతర కు 1400 సంవత్సరాల చరిత్ర ఉందని పెద్దలు అందరూ తెలిపారు అని తెలియజేశారు. గంగమ్మ తల్లి సాక్షాత్తు శ్రీ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి సోదరి అని తెలిపారు. ప్రతి ఒక్కరు జాతరలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష దంపతులు డాక్టర్ మునిశేఖర్, కమిషనర్ హరిత, కుటుంబ సభ్యులు తులసి,సురేష్, ఉప మేయర్లు భూమన అభినయ్, ముద్ర నారాయణ, కార్పొరేటర్లు, నగరపాలక అధికారులు అదనపు కమిషనర్ సునీత,ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి,యస్.ఈ. మోహన్, హెల్త్ ఆఫీసర్ హరికృష్ణ, మున్సిపల్ ఇంజనీర్లు, ఆర్.ఓ. వర్మ, వివిధ హాస్పిటల్ డాక్టర్లు, గంగమ్మ ఆలయ పాలకమండలి అధ్యక్షులు కట్టా గోపి యాదవ్, ఈవో మునికృష్ణ, వైయస్సార్ సిపి నాయకులు దొడ్డ రెడ్డి సిద్ధారెడ్డి, ప్రతాప్ రెడ్డి, భారీ ఎత్తున నగర ప్రజలు పాల్గొన్నారు.

# ఆ ఆర్మీ భూములన్నీ రాష్ట్ర ప్రభుత్వానికే

**అమరావతి**

దేశంలోని సైనిక కంటోన్మెంట్లను రద్దు చేయాలన్న కేంద్రం నిర్ణయాన్ని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి స్వాగతించారు. ఆ ప్రాంతాలను పక్కనున్న నగర పాలకసంస్థల్లో విలీనం చేయాలని, కంటోన్మెంట్లను మిలిటరీ స్టేషన్‌లుగా మార్చాలని నిర్ణయం తీసుకుంది. ఇది కోట్ల మంది ప్రజలకు నిజంగా గొప్ప శుభవార్తేనని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన విజయసాయిరెడ్డి సికింద్రాబాద్ కంటోన్మెంటు బోర్డు పరిధిలో జరిగిన ఘటనలు వివరించారు. కొన్ని చోట్ల సైనిక దళాలు వాడుకునే రోడ్లపై పౌరులు తిరగకుండా ఆంక్షలు విధించినప్పుడు అలజడి చెలరేగడం తెలుసని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతోఈ కంటోన్మెంట్లలో లక్షల ఎకరాల ఖాళీ భూములను స్థానిక సంస్థలు లేదా రాష్ట్రాలకు అప్పగిస్తారని అన్నారు. హైదరాబాద్, ఆగ్రా వంటి 62 నగరాల్లో ఖాళీ జాగాల కొరతతో జనసాంద్రత పెరిగిపోతోందన్నారు సాయిరెడ్డి. చాలీచాలని సదుపాయాలతో జనం ఈ పట్టణాలు, నగరాల్లో నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికైన పౌర ప్రజానీకం ప్రతినిధులు, మిలిటరీ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో పాలనసాగే ఈ మిలిటరీ కంటోన్మెంట్ బోర్డుల పరిధిలోని ప్రాంతాల్లో మరో సమస్య ఉందని తెలిపారు. సాధారణ ప్రజలకు ప్రభుత్వాలు అందించంచే పథకాలు, సదుపాయాలు ఇప్పుడు ఇక్కడి ప్రజలకు అందడం లేదన్నారు. తాజా నిర్ణయంతో ప్రజలకు రాష్ట్రాలు నుంచి అన్ని ప్రయోజనాలు సమకూరుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యంత విలువైన, అవసరమైన ఖాళీ స్థలాలు వేలాది ఎకరాల మేర అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం దేశంలో అతి పెద్ద భూస్వామి రక్షణ శాఖ. దేశంలో ఈ శాఖకు 17.99 లక్షల ఎకరాల భూమి ఉండగా, మొత్తం 62 మిలిటరీ కంటోన్మెంట్ల పరిధిలో 1.61 లక్షల ఎకరాల భూమి ఉందని ఢిల్లీలోని డిఫెన్స్ ఎస్టేట్స్ కార్యాలయం లెక్కలు వెల్లడిస్తున్నాయి. కోటిన్నర ఎకరాలకు పైగా ఉన్న ఈ భూములు చాలా వరకూ ఇక ముందు ప్రజోపయోగ కార్యక్రమాలకు ఉపయోగపడతాయి.

# రేషన్ డీలర్లు సమ్మె విరమించుకోండి

**హైదరాబాద్**

రేషన్ డీలర్లు సమ్మె ఆలోచన విరమించుకోవాలని మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. రేషన్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రావొద్దని డీలర్లకు సూచించారు. రాష్ట్రంలోని రేషన్ డీలర్ల సమస్యలపై మే 11వ తేదీన హైదరాబాద్ లోని అధికారిక నివాసంలో పౌర సరఫరాల కమిషనర్ వి.అనిల్ కుమార్, ఉన్నతాధికారులతో గంగుల సమీక్షించారు. రాష్ట్రంలో రేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.3,580 కోట్లు ఖర్చు చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రతి నెల 90 లక్షల కార్డులకు చెందిన 2 కోట్ల 82 లక్షల 60 వేల మందికి 1.80 ఒటు'బ కేటాయిస్తూ వాటి కోసం రూ. 298 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 17,220 కు పైగా రేషన్ షాపులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ డీలర్లు అందరికీ నెలకు 12 కోట్లకు పైగా కమిషన్ రూపంలో అందిస్తున్నామని గంగుల తెలిపారు. రేషన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు రావొద్దని ఉన్నతాధికారులకు మంత్రి గంగుల సూచించారు. మే 22వ తేదీన రేషన్ డీలర్ల సంఘాలతో సమావేశం నిర్వహిస్తామని.. సమ్మె ఆలోచన విరమించుకోవాలని డీలర్లకు విజ్ఞప్తి చేశారు. రేషన్ డీలర్ల ప్రధాన సమస్యలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని, పేదల ప్రయోజనాలకు కేసీఆర్ సర్కారు కట్టుబడి ఉందని చెప్పుకొచ్చారు మంత్రి గంగుల కమలాకర్. రేషన్ డీలర్లతో ఈ నెల 22న నిర్వహించే సమావేశంలో డీలర్లతో మాట్లాడి వారి సమస్యలకు సరైన పరిష్కారం చూపించే దిశగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తో పాటు ఆ శాఖ కమిషనర్ వి. అనిల్ కుమార్ తో పాటు అధికారులు ఉషారాణి, లక్ష్మీ భవాని తదితరులు పాల్గొన్నారు.కనీస గౌరవ వేతనంతో పాటు తమ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘాల ఐక్య వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. తమ సమస్యలు పరిష్కరించకపోతే, తమ డిమాండ్లు నెరవేర్చకపోతే జూన్ 5వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవదిక సమ్మె చేస్తామని రేషన్ డీలర్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ మేరకు మే 10 వ తేదీన సోమాజికూడ ప్రెస్ క్లబ్ లో ఐక్య వేదిక ఛైర్మన్ నాయకోటి రాజు, ఉపాధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు మీడియాతో మాట్లాడారు.ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఇచ్చిన రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం హామీని వెంటనే నెరవేర్చాలని వారు కోరారు. డీలర్లు చనిపోతే వారి కుటుంబంలోని వ్యక్తికే సదరు రేషన్ షాపును కేటాయించాలని డీలర్లు కోరారు. అలాగే రూ. 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని రేషన్ డీలర్లు డిమాండ్ చేశారు. కనీసం గౌరవ వేతనంగా నెలకు రూ. 30 వేలు ఇవ్వాలని కోరారు.

# ఉగ్రకుట్ర కేసులో వెలుగులోకొస్తున్న సంచలన విషయాలు

**హైదరాబాద్**

ఇటీవల మధ్యప్రదేశ్ ఏటీఎస్, తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ ఆపరేషన్ లో ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్న 16 మందిని పోలీసులు అరెస్టు చేశారు. మరొకరు పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ జాయింట్ ఆపరేషన్ లో 16 మందిలో 11 మంది మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ కు చెందిన వారు కాగా.. మిగతా ఐదుగురు హైదరాబాద్ కు చెందిన వారిగా గుర్తించారు. అయితే అరెస్టయిన ఉగ్రవాదుల వ్యవహారంలో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి.హిజ్బ్ ఉత్ తహరీర్ – హెచ్‌యూటీ ఉగ్ర సంస్థ హైదరాబాద్ భారీ ఎత్తున పేలుళ్లకు పథక రచన చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ దాడుల కోసం వారు మూడంచెల విధానాన్ని అనుసరించినట్లు అధికారులు గుర్తించారు. తొలి దశలో యువతీ యువకులను ఆకర్షించి తమవైపు తిప్పుకుంటారు. రెండో దశలో వారికి సాంకేతికత, ఇతర అంశాల్లో శిక్షణ ఇస్తారు. మూడో దశలో వారితో దాడులు చేయిస్తారు. వీరందరితో కలిసి మూకుమ్మడిగా దాడులు చేసి భయానక పరిస్థితి సృష్టించేందుకు పథకం పన్నినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వీరు ఆకర్షించిన యువకులకు వికారాబాద్ లోని అనంతగిరి కొండల్లో తుపాకులు, గొడ్డళ్లు, కత్తులతో ఎలా దాడి చేయాలో శిక్షణ ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల మధ్యప్రదేశ్ పోలీసులు భోపాల్, హైదరాబాద్ లలో ఏకకాలంలో దాడులు చేసి 16 మందిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వీరిలో హైదరాబాద్ కు చెందిన వారు ఐదుగురు ఉన్నారు. బుధవారం మరో వ్యక్తిని పోలీసులు అరెస్టుచేయడంతో వారి సంఖ్య 17కు చేరింది.హైదరాబాద్ లో హిచ్బ్ ఉత్ తహరీర్ –హెచ్‌యూటీ తరఫున కార్య కలాపాలు నిర్వహించే బాధ్యతను ఓ కాలేజీలో హెచ్‌వోడీగా పని చేస్తున్న మహ్మద్ సలీమ్ అలియాస్ సౌరభ్ రాజ్ వైద్య పర్యవేక్షిస్తున్నట్లు పోలీసు అధికారులు గుర్తించారు. మహ్మద్ సలీమ్ గోల్కొండ బడాబజార్ ప్రాంతంలోని ఓ ఇంట్లో నివాసం ఉంటున్నాడు. నిందితులు అంతా కలిసి అతని నివాసంలోనే ఎక్కువ సార్లు సమావేశం అయినట్లు అధికారులు తెలిపారు. అబ్దుర్ రెహ్మాన్, మహ్మద్ అబ్బాస్ అలీ, షేక్ జునైద్, మహ్మద్ హమీద్, మహ్మద్ సల్మాన్ తో పాటు మరి కొందరు యువకులు ఈ సమావేశాల్లో పాల్గొన్నట్లు పోలీసులు తేల్చారు. వీరితో తరచూ సమావేశం నిర్వహిస్తూ అజెండాను వివరిస్తూ తమవైపు తిప్పుకున్నారు. నిందితులు అరెస్టు కాకముందు వివిధ ప్రాంతాల్లో కలిసిన వ్యక్తుల కోసమూ గాలింపు నిర్వహిస్తున్నారు. అలాగే వారు కొన్ని నెలలపాటు ఇక్కడ కార్యకలాపాలు కొనసాగించినందున ఏయే ప్రాంతాలకు వెళ్లారు.. ఎవరిని ఎందుకోసం కలిశారు అనే కోణంలో ప్రత్యేక బృందాలతో నాలుగు ప్రాంతాల్లో విచారణ సాగిస్తున్నారు. యువతీ యువకులను ఆకర్షించి, తమ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు నిందితులు ఒక యూట్యూబ్ ఛానల్ ను కూడా ప్రారంభించారు. ఇందులో మతమార్పిడి, ఇతర అంశాలకు సంబంధించి 33 వీడియోలు అప్ లోడ్ చేశారు. దాదాపు 3 వేల 600 మంది దీన్ని సబ్ స్క్రైబ్ చేసుకున్నారు. మత మార్పిడి అంశంపై ప్రసంగిస్తున్న మహిళను నిందితుల్లో ఒకరి భార్యగా పోలీసు అధికారులు గుర్తించారు.

# చీకోటి ప్రవీణ్‌కు ఈడీ నోటీసులు

**హైదరాబాద్**

తెలంగాణలో మరో లగ్జరీ కార్ల స్కాం వెలుగు చూసింది. హైదరాబాద్‌లో బడా బాబులకు ఈడీ నోటీసులు అందాయి. లగ్జరీ కార్ల కొనుగోలుదారులపై ఈడీ నిఘా పెట్టింది. టాక్స్ చెల్లించని వ్యాపారులపై విచారణ నిర్వహించారు. కోట్ల విలువైన కార్లను బినామీ పేర్లతో కొనుగోలు చేసినట్లు ఈడీ అనుమానం వ్యక్తం చేసింది. లగ్జరీ కార్లు కొని వ్యాపారులు పన్నులు ఎగ్గొట్టారు. ఈ స్కాంలోనూ కేసినో కింగ్ గా ప్రసిద్ధి పొందిన చికోటి ప్రవీణ్ ప్రమేయం ఉన్నట్లుగా గుర్తించారు. చీకోటి ప్రవీణ్ తో పాటు నసీర్, మోసీన్ అనే వ్యక్తులకు ఈడీ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 15వ తారీఖున చికోటి ప్రవీణ్‌ను ఈడీ విచారించునుందిగతంలోనూ ఇలాంటి స్కాం వెలుగు చూసింది. విదేశీ రాయబారుల పేరుతో ఖరీదైన కార్లను దిగుమతి చేసుకొని పన్నులు ఎగ్గొడుతున్న వ్యవహారంపై ముంబై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు 'ఆపరేషన్ మాంటేకార్లో' పేరుతో 2021లో దర్యాప్తు నిర్వహించారు. హైదరాబాద్ నగరానికి చెందిన చాలా మంది ముంబై మీదుగా నుంచి కార్లు కొనుగోలు చేశారు. ఇవన్నీ టాక్సులు కట్టకుండా దిగుమతి చేసినవే. గడిచిన ఐదేళ్లలో ముంబై పోర్టుకు దిగుమతి అయిన 50 వరకూ కార్లలో చాలా మట్టుకు హైదరాబాద్ లో అమ్మారని డీఆర్ఐ అధికారులు కేసులు నమోదు చేశారు. కనీసం రూ.కోటిపైనే ధర ఉండే కార్లను ఎక్కువగా రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు సినీ తారలు కొనుగోలు చేస్తుంటారు. విదేశాల నుంచి తెప్పించే విలాసవంతమైన కార్లకు భారీగా పన్నులు చెల్లించాల్సిఉంటుంది. విలువపై 204 శాతం దిగుమతి సుంకం కింద చెల్లించాలి. అయితే దేశంలోని విదేశీ రాయబారులకు దీని నుంచి మినహాయింపు ఉంటుంది. దీన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు ఈ వాహనాలకు మారుమూల ప్రాంతాల్లో ఉన్న రవాణాశాఖ కార్యాలయాల్లో దళారుల్లో రిజిస్ట్రేషన్ చేయించేవారు. ఆ స్కాంకు ప్రస్తుతం .. చీకోటి ప్రవీణ్ కు నోటీసులు జారీ చేసిన స్కాంకు సబంధం ఉందేమో వెల్లడి కావాల్సి ఉంది. హైదరాబాద్‌లో లగ్జరీ కార్స్ కు.,. ముఖ్యంగా విదే శాల నుంచి దిగుమతి చేసుకున్న వాటికి కొదువలేదు. అయితే అవన్నీ టాక్సులు కట్టి దిగుమతి చేసుకున్నవేనా అన్నదానిపై సందేహాలు ఉన్నాయి. అందుకే లగ్జరీ కార్ల జాబితాను.. దగ్గర పెట్టుకుని ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. ఈ కేసులోనూ సంచలనాలు నమోదయ్యే అవకాశం ఉంది. చీకోటి ప్రవీణ్ ఇప్పటికే కేసినో వ్యవహారంలో పెద్ద ఎత్తున మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. తాజాగా ఆయనకు నోటీసులు జారీ చేయడంతో మొత్తం లెక్కలు బయటకు తెచ్చే అవకాశం ఉంది.

# చివరి క్షణంలో జేడీఎస్‌కు హ్యాండిచ్చారా ?

**బెంగళూరు**

కర్ణాటక ఎన్నికల్లో పోలింగ్ ముగిసీ ముగియక ముందే జేడీఎస్ నేత కుమారస్వామి ఓ నిరాశజనకమైన ప్రకటన చేశారు. తమకు డబ్బులు లేకపోవడం వల్ల కనీసం పాతిక సీట్లలో గెలవలేకపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం ఉన్న కుమారస్వామి ఇలా ఆర్థిక పరమైన అంశాలపై ఎందుకు పోలింగ్ ముగియగానే మాట్లాడారో చాలా మందికి అర్థం కాలేదు కానీ.. బీఆర్ఎస్ వైపు నుంచి అందుతుందనుకున్న సహకారం అందకపోవడం వల్లనే ఆయన ఈ అసంతృప్తి వ్యక్తం చేశారన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. భారత రాష్ట్ర సమితిని ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు కేసీఆర్ ఇతర పార్టీలను దగ్గరకు తీసుకున్నారు. కర్ణాటక ఎన్నికల్లో కలిసి పని చేద్దామని జేడీఎస్‌కు కేసీఆర్ భరోసా ఇచ్చారు. కేసీఆర్ కూడా ఫస్ట్ టార్గెట్ కర్ణాటక అని ప్రకటించారు. కుమారస్వామిని సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి సరిహద్దుల్లో ఉన్న రాయచూర్, గుల్బర్గా, బీదర్, గంగావతి, కొప్పోల్‌తో సహా తెలుగు మాట్లాడే ఓటర్లు అధికంగా ఉన్న జిల్లాలు, నియోజకవర్గాల్లో జరిపే ఎన్నికల బహిరంగ సభల్లో కుమారస్వామితో కలిసి వేదిక పంచుకోవాలని, ముఖ్యంగా బెంగళూరు మహానగరంలో నిర్వహించే ప్రచార కార్యక్రమాలు రోడ్ షోలలో భాగస్వామ్యం కావాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారన్న ప్రచారం జరిగింది. అయితే అసలు కర్ణాటక ఎన్నికల గురించే ఎలాంటి ఆలోచన చేయలేదు. చివరికి



బీఆర్ఎస్ నుంచి ఆర్థిక సాయం కూడా అందలేదని కుమారస్వామి అసంతృప్తికి గురయ్యారని చెబుతున్నారు. కేసీఆర్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించారు. అయితే సెంబ్లీ సీట్లు ఇవ్వాలని పట్టుబట్టడంతో కుమారస్వామి అంగీకరించలేదని చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు ఇస్తామని ప్రతిపాదించారని.. కానీ అసెంబ్లీలో సీట్లకావాల్సిదేనని కేసీఆర్ పట్టుబట్టడంతో కుమారస్వామి సమాధానమివ్వలేదని అంటున్నారు. అయితే పొత్తులు లేకపోయినా కేసీఆర్ తనకు పెద్దన్న లాంటి వారేనని కుమారస్వామి తరచూ చెబుతూ వస్తున్నారు. కానీ కేసీఆర్ మాత్రం పట్టించుకోలేదు. ఆర్థిక సాయం పంపలేదని చెబుతున్నారు. చివరి క్షణంలో అయినా సాయం వస్తుందేమోనని కుమారస్వామి ఎంతో ఆశగా ఎదురు చూశారని కానీ ప్రయోజనం లేకపోయే సరికి బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఇటీవల కేసీఆర్ జాతీయ రాజకీయ విషయంలో పూర్తిగా సైలెంట్ అయిపోయారు. ఢిల్లీలో పార్టీ ఆఫీసును ప్రారంభించినట్లుగా కూడా ఎవరికీ తెలియనంత కామ్ గా నిర్వహించారు. ఏ రాష్ట్రంలోనూ నాయకుల్ని పిలిచి కండువా కప్పాలని అనుకోవడం లేదు. కేవలం ఒక్క మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల వారిని మాత్రం పిలిపించుకుని కండువాలు కప్పుతున్నారు. ఏపీ, ఒడిషా ఇంచార్జులను నియమించారని ఎలాంటి కార్యకలాపాలు లేవు. కర్ణాటకలోనూ పట్టించుకోలేదు.

ప్రజా తపన
prajathapana.com

## సీఎం కాన్వాయిలో బీజేపీ నేతలు

**కావలి**

కావలి పర్యటనలో సీఎం జగన్ కాన్వయ్ ను బీజేపీ నేతలు అడ్డుకునే ప్రయత్నంచేసారు. కావలిలోని ఉదయగిరి వంతెన దిగుతుండగా వారంతా ఒక్కసారిగా సీఎం కాన్వయ్ లోకి దూరారు. దాంతో అప్రమత్తమయిన పోలీసులు బీజేపీ నేతలను అడ్డుకుని ని లాగేసారు. జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ తో పాటు మరికొందరు బీజేపీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## గంజాయి స్వాధీనం..ఒకరు అరెస్టు

**నాయుడుపేట**

నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ లో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని 4.100 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు నాయుడుపేట సెబ్ సిఐ ఆర్ యు వి ఎస్ ప్రసాద్ తెలియజేశారు. స్థానిక సెబ్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తూ ఉండడంతో అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా విశాఖపట్నం పెందుర్తికి చెందిన గుజారి సాగర్ గా గుర్తించమని కాకినాడకు చెందిన వినోద్ వ్యక్తి అనే వ్యక్తితో కలిసి అక్రమంగా గంజాయి వ్యాపారం సాగిస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. కాకినాడ నుంచి గంజాయిని కొనుగోలు చేసి బెంగుళూరు కి తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. పట్టుబడిన సాగర్ వద్ద నుంచి 4.100 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఈ గంజాయిని 20000 కొనుగోలు చేసి బెంగళూరులో 70 వేలకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## బొల్లినేనితో మేకపాటి భేటీ

**నెల్లూరు**

నెల్లూరు జిల్లా కలిగిరి టీడీపీ క్యాంప్ కార్యాలయంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని తో వైసిపి రెబల్ ఎమ్మెల్యే మేకపాటి భేటీ అయ్యారు. భవిష్యత్తు రాజకీయాలపై సుధీర్ఘ చర్చలు జరిగాయి. మేకపాటి టీడీపీలోకి వెళ్లేందుకు లైన్ క్లియర్ చేసుకుంటున్నారనే చర్చలు నియోజక వర్గంలో గుప్పుమంటున్నాయి. దశాబ్దాల కాలంపాటు రాజకీయ శత్రువులుగా ఉన్న బొల్లినేని, మేకపాటి ఒక్కటి కావటం పట్ల నియోజక వర్గంలో అందరూ విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బొలినేని రామారావు మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి వేరు..జగన్ వేరు అన్నారు. నమ్మిన వాళ్లను నట్టేట ముంచటంలో జగన్మోహన్ రెడ్డి ముందు వరుసలో ఉంటారన్నారు. మేకపాటి కుటుంబం ఎంతో త్యాగం చేసిందని అందుకు జగన్మోహన్ రెడ్డి మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి మంచి గిఫ్ట్ ఇచ్చారన్నారు. నమ్ముకున్న వాళ్ళను మోసం చేయడంలో జగన్ తర్వాతే ఎవరైనా అన్నారు. జగన్ కోసం ఎంతో కష్టపడ్డా చంద్రశేఖర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం దారుణమైన విషయమని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య

**వరంగల్**

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం రంగాపురంకు చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శి సోనీ ఆత్మహత్య చేసుకుంది. ప్రభుత్వ హెచ్చరికతో సమ్మె నుంచి బయటికి వచ్చిన సోని గురువారం విధుల్లో చేరింది. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది.

## ఘనంగా అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం

**విశాఖపట్నం**

అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవాన్ని విశాఖలో ఘనంగా నిర్వహించారు.ఈ దినోత్సవ వేడుకల్లో ఉమ్మడి విశాఖ జిల్లా వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్,టిటిడి చైర్మన్ వై.వి సుబ్బా రెడ్డి పాల్గొని నర్సుల సేవలను కొనియా డారు.నర్సింగ్ కోర్సును పూర్తి చేసుకు న్న అభ్యర్థులు స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా ఉపాది పొందేలా కృషి చెయ్యాల్సిన అవసరం ఉందని, అప్పుడే ఉపాదిని సాదిస్తారని ఈ సందర్బంగా ఆయన సూచించారు. ఉక్రెయిన్ లో జరిగిన విద్వంసం ధాటికి వైద్య సేవలకు ఆటంకం ఏర్పడిన సమయంలో అవసరమైన నర్సులను ఏపీ నుంచి వెళ్లేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించిందని,తద్వారా నర్సు ల కోర్సులు పూర్తి చేసుకున్న వారికి ఉపాదిని కూడా అందించడంలో ప్రభు త్వం ప్రత్యేక శ్రద్ద వహిస్తోందని అన్నా రు.తిరుమలలో జరిగిన పరిణా మాల పై స్పందించిన ఆయన భాద్యు లపై కచ్చితంగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## జాతీయ స్థాయిలో ఆదివాసీ సదస్సు

**విశాఖపట్నం**

ఆదివాసీయుల సామాజిక హక్కులే పరిరక్షణే ధ్యేయంగా విశాఖ లో 21వ జరిగే జాతీయ స్థాయిలో ఆదివాసీ సదస్సును విజయవంతం చెయ్యాలని విశాఖలో ప్రముఖులు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకూ విశాఖ జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్ద సదస్సు గోడపత్రిను ప్రదర్శిస్తూ ... ఆదివాసీయు లపై జరుగుతున్న దాడులు , వ్యతిరేక శక్తుల ఆగడాలపై ప్రభుత్వాలు తీసుకో వాల్సిన చర్యలను డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.

# సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీల లను బెదిరించడం సరికాదు

**హైదరాబాద్ :**



గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న 9355 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను సమ్మె విరమించుకోకపోతే ఉద్యోగాల నుండి తొలగిస్తామని ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ బెదిరించడం ప్రజాస్వామ్య చర్య నిరంకుశ చర్య అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య అన్నారు. 14 రోజులుగా సమ్మె చేస్తున్న 9355 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం బెదిరించడం మానుకొని చర్చలకు ఆహ్వానించి పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేసారు.నేడు జాతీయ బిసి సంక్షేమ సంఘం దాని 15 అనుబంద సంఘాలు సమ్మె చేస్తున్న 9355 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను మద్దతుగా సమావేశమై ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ కు విజ్ఞప్తి చేశాయి.సమ్మె చేయడం ,సంఘాలు పెట్టుకోవడం రాజ్యాంఘం లోని 19 వ ఆర్టికల్ ప్రజలకిచ్చిన ప్రాథమిక హక్కు.దీనిని ఏ ప్రభుత్వ-ఏకోర్ట్ ?ఏ సంస్థ ?సవాలు చేయడానికి వేలు లేదు.మనదేశం ఒరజాస్వామ్య దేశం,ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉద్యమాల ద్వారనేప్రజలు తమ డిమాండ్లు ప్రభుత్వ దృష్టికి గత 75 సంవస్సరాల స్వాతంత్ర భారత దేశం లో జరుగుతుంది.ఇది కొత్త కాదు.ఇది ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం కూడా కాదు. ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమాల ద్వారా తెలంగాణ తెచ్చారు. ఉద్యమాల ద్వారా కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. అదే ఉద్యమాలను అణిచివేయడం న్యాయం మా? అని ప్రశ్నించారు. ఈ నిరంకుశ వైఖరి ముఖ్యమంత్రి మార్చుకోవాలని హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ. ప్రతి ఒక్కరి కి సమ్మె చేసే హక్కు రాజ్యాంగం కల్పించింది. పైగా జూనియర్ పంచాయతీ సెక్రటరీల సమ్మె న్యాయమైనది. వీరిని ఉద్యోగంలోకి తీసుకున్నప్పుడు మూడు సంవత్సరాలలో రెగ్యులరైజ్ చేస్తామని నోటిఫికేషన్లో స్పష్టంగా పేర్కొన్నారు కానీ తర్వాత ఉ.ా-26 ద్వారా మరో సంవత్సరం పొడిగించడం జరిగింది. కానీ జీవో 26 ప్రకారం నాలుగు సంవత్సరాల గడిచిన కూడా రెగ్యులర్ చేయకపోవడంతో అనివార్య పరిస్థితులలో సమ్మెకు వెళ్లడం జరిగింది.గత 14 రోజులుగా సమ్మె చేయడం వలన గ్రామీణ పాలన స్తంబించి పోయింది.విద్యార్థులకు కుల,ఆదాయ తదితర సర్టిఫికట్లు ఇచ్చేవారు లేరు.ఇటీవల ఇంటర్,ఎస్ఎస్సి ఫలితాలు వచ్చాయి. అన్నీ పోటీ పరీక్షలకు నోటిఫికెన్స్ వస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం చొరవ తీసుకొని చర్చలకు పిలిచి సమ్మె విరమింపజేయాలని కోరారు. వీరిని న్యాయమైన డిమాండ్లకు ప్రజా సంఘాలు, బీసీ/ఎస్సీ/ఎస్టీ సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు, అధికార పార్టీలు శాసనసభ్యులు పూర్తి మద్దతు ప్రకటించారు. కానీ ఇంతవరకు ప్రభుత్వం తగురీతిలో స్పందించకపోవడం న్యాయం కాదు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఉద్యమాల ద్వారానే గొప్ప జాతీయ నాయకుడిగా గుర్తింపు పొందడం జరిగింది. ఉద్యమాలు చేసి తెలంగాణను తెచ్చారు, ఉద్యమాలను గౌరవించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతిష్టకు పోకుండా తమ బిడ్డ లాంటి చిరు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. .మూడేళ్లకు రెగ్యులర్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం మూడేళ్ల తర్వాత రెగ్యులర్ చేయకుండా ఉ.ా 26 ను తీసుకొచ్చి ఇంకో ఏడాది ప్రొఫెషన్ పీరియడ్ ను పెంచుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అసెంబ్లీలో ప్రకటించడం జరిగింది. అయినా కూడా మేము పెంచిన మరియొక సంవత్సరంతో పాటు మొత్తం నాలుగేళ్లు ఉద్యోగ భద్రత లేకుండా పనిచేయడం జరిగింది.రెగ్యులర్ చేయాలంటూ రెండేళ్లు అధికారులు చుట్టూ, మంత్రుల చుట్టూ తిరుగుతున్న ఎవరూ పట్టించుకోలేదు. 11 ఏప్రిల్ 2023 తో నాలుగేళ్ల సర్వీస్ ని కూడా పూర్తి చేసుకోవడం జరిగింది. అయినా కూడా ప్రభుత్వం వైపు నుండి రెగ్యులర్ చేస్తున్నాం అని ఎటువంటి ప్రకటన రాకపోవడం వల్ల తీవ్ర మానసిక క్షోభకు గురై తీవ్రమైన అభద్రతా భావంతో తేదీ: 13 ఏప్రిల్ 2023న ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందించి, తేదీ: 28 ఏప్రిల్, 2023 నుండి నివధిక సమ్మెను చేపట్టడం జరిగింది. మూడేళ్ల ప్రొబేషన్ పీరియడ్ నిబంధనతో 15వేల జీతంతో జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించుకొని, మూడేళ్ల తర్వాత గ్రేడ్-4 ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ లోనే పేర్కొన్నది.చాలా మందికి ఇతర ఉధ్యోగాలు ముఖ్యంగా కానిస్టేబుల్, కోర్టు, సింగరేణి లాంటి ఉద్యోగాలు వచ్చిన అన్నిటిని వదులుకుని బంగారు తెలంగాణ పునర్నిర్మాణం లో భాగస్వామ్యం అవుతామని ఆశ తో మూడేళ్లకు రెగ్యులర్ అవుతాం అని నమ్మకంతో ఎంతో మంది యువతీ యువకులు నెగెటివ్ మార్కింగ్ విధానం లో పరీక్షలు రాసి రాజ్యాంగ బద్దంగా ఈ ఉద్యోగం లో చేరిన్నారు. మూడేళ్ళ పాటు రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఒత్తిడుల ఎదుర్కుంటూ సుమారు 50 రకాల విధులను నిర్వర్తిస్తూ ఎన్నో జాతీయ అవార్డులు తీసుకు రావడం ఒక్క 2023 లోనే దేశంలో మరే రాష్ట్రానికి సాధ్యం కానీ 13 జాతీయ అవార్డులు తీసుకు రావడం జరిగింది రాత్రింబవళ్ళు పని చేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఈ విజయం సాధించారు పల్లె ప్రగతి పనులను విజయవంతంగా నిర్వర్తించి గ్రామాల్లో ఎన్నో ఆస్తులను సృష్టించి ప్రజలందరి మన్ననలు పొందడం జరిగింది.ఒత్తిడి తట్టుకోలేక కొంత మంది విది నిర్వహణ లో ప్రమాదలకు గురై సుమారు 56 మంది మరణిస్తే ఆ కుటుంబాలకు ఉద్యోగ భద్రత ఆర్థిక భద్రత లేకుండా పోయింది.

## రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**హైదరాబాద్:**

ఉస్మానియా యూనివర్సిటీలో బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు బోల్క వెంకట్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రెసిడెంట్ నిన్న చేసిన యాదవులపై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని లేకుంటే యాదవ సమాజం నిన్ను రోడ్లమీద కూడా తిరగనియ్యదని మీ ఇంటిని దగ్గర మా దున్నపోతుల పేడ తో నీకు మీ ఇంటిని పిడకలు కొడతామని అని హెచ్చరించారు అహంకారం మాటలతో అగ్రకుల ఆధిపత్యం ప్రదర్శిస్తూ అహంకార దూరంతో మాట్లాడుతూ చూసుకుందామంటే రా మరి నీ అహంకారం నీ అగ్రకుల ఆధిపత్యహంకారం నీ బలహీన వర్గాలను యాదవ కులాన్ని దూషించే విధంగా దున్నపోతుల చిన్నప్పటి నుండి నువ్వు పేడ పిసుకువె వాడివని హేళనతో మాట్లాడిన నీ మాటలకు వైఖరికిని యావత్ బడుగు బలహీన వర్గాలు మీ అహంకార మాటలను వ్యతిరేకిస్తూ మీ ఇంటిని ముట్టడి చేస్తామని వచ్చేస్తున్నాం బీసీ సంఘాలు యాదవ సంఘాలు , ఎస్టీ ఎస్సీ ఓయూ జెసి తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమ నాయకులు సంఘాలు డిమాండ్ చేశారు రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిని ఇస్తామని తెలిపారు

## పేదప్రజలకు అండగా హెల్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్

**హైదరాబాద్ :**

పేదప్రజలను ఆదుకొనే సదుద్దేశం తో హెల్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ చేర్మెన్ కె. జ్యోతి నేతృత్వం లో జీడిమెట్ల, సూరారం లో50 మంది పేద ప్రజలకు కొత్త బట్టలు, చీరలు, దుస్తులు పంపిణి చేసారు. ఈ సందర్బంగా జ్యోతి మాట్లాడుతూ నేడు సమాజం లో అనేకమంది పేదలు కుడు,గూడు, నీడ కరువై అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తమ ఛారిటబుల్ ట్రస్ట్ ఇలాంటి వారిని గుర్తించి మానవతా దృక్పదమ్ తో తోచిన సహాయ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రంజాన్, క్రిస్టమస్ పండుగల సమయం లో పేదలకు కొత్త బట్టలు, చీరలు, దుస్తులు పంపిణి చేసామన్నారు. ఈ కార్యక్రమణం లో ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు జి. రాజు, పి.ఉషా రాణి, కె. ప్రవీణ్ కుమార్, పి.జగదీష్ కుమార్, బి. శ్రీనివాసరెడ్డి జి.జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

# గోనెసంచిలో డెడ్ బాడీ

**హైదరాబాద్**

హైదరాబాద్‌లో మరో దారుణ ఘటన వెలుగు చూసింది. గోనెసంచిలో ఓ వ్యక్తి మృతదేహం కలకలం రేపింది. లంగర్ హౌజ్ ప్రాంతంలో రెండు గోనెసంచుల్లో ముక్కలుగా నరికిన డెడ్‌బాడీ లభించింది. ఎక్కడో చంపి, శరీరాన్ని ముక్కలుగా చేసి రెండు గోనెసంచుల్లో కుక్కారు. వాటిని లంగర్ హౌజ్ ప్రాంతంలో ఫుట్ పాత్ మీద పెట్టి వెళ్లారు. ఓ ఆటోలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు, గోనెసంచులను దించి..రోడ్డు పక్కన ఫుట్ పాత్ మీద పెడుతుండడం స్థానికులు చూశారు. కాసేపటికి వాటినుంచి రక్తం కారుతుండడంతో మూటవిప్పి చూడటంతో మనిషి శరీర భాగాలు కనిపించాయి. దీంతో ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.స్థానికులిచ్చిన సమాచారం, సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేశారు. ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. కాళీ మందిర్‌కు చెందిన అశోక్ మద్యానికి బానిసై ఆరోగ్యం పాడైపోయిందని? దాంతో అశోక్ అన్న అతన్ని ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించినా ఫలితం దక్కలేదని.. అశోక్ అనారోగ్యంతో చనిపోయా డనినిందితులు చెబుతున్నారు. దాంతో దహన సంస్కారాలకు డబ్బులు లేకపోవడంతోనూ ఇద్దరూ డెడ్‌బాడీని ముక్కలుగా నరికి గోనెసంచుల్లో కట్టి, లంగర్‌హౌస్ మిలట్రీ ఏరియా సమీపంలో పడేసినట్లు నిందితులు ఎంక్వైరీ చెప్పుకొచ్చారు. నిందితులైన రాజు, స్వరూపలను అదుపులోకి తీసుకున్న పోలీసులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు.బాపూఘాట్ నుంచి లంగర్ హౌజ్ కు వచ్చే ప్రాంతంలో, మిలట్రీ ఏరియా సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పది రోజుల క్రితం కూడా ఇలాంటి ఘటనే వెలుగు చూసింది. ఓ మహిళను చంపి గోనెసంచితో మృతదేహాన్ని ముక్కలుగా చేసి పెట్టి వెళ్లారు. వరుస ఘటనలతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు.

## ఈనెల 14 నుంచి కపిలేశ్వర నరసింహుడి దర్శనం

**తిరుపతి**

ఈ నెల14వ తేది నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శన భాగ్యన్ని భక్తులకు కల్పిస్తున్నట్లు టిటిడి పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్ తెలిపారు. తిరుపతి స్థానిక కపిలేశ్వర ఆలయంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పునఃప్రతిష్ట చేయడంతో పాటు జిర్ణోధారణ,అష్ట బంధ మహ సంప్రోక్షణ కార్యక్రమంలో టిటిడి పాలక మండలి బోర్డ్ సభ్యులు పోకల అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మూడు ఆఘమాలు కలిసిన మహ పుణ్యక్షేత్రం తిరుపతి శ్రీ కపిలేశ్వర ఆలయం అన్నారు. శైవ,పాంచరాత్ర,వైఖానస అఘమాలు కలిసిన ఈ ధివ్య క్షేత్రంలో శిధిలావస్థలో ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ ఆలయాన్ని పునః నిర్మాణం చేసి ఈ నెల 11 వ తేది నుండి 14 వ తేది వరకు మహా సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించి భక్తులకు అందుబాటులోకి తీసుకు వస్తునట్టు తెలిపారు.ఇక్కడ ఉన్నటువంటి ఈ లక్ష్మి నరసింహ ఆలయం పూర్తిగా శిధిలావస్థలో ఉండటాన్ని గమనించి ఆ ఆలయాన్ని పునః నిర్మించాలని కొంత మంది భక్తులు తన దృష్టికి తీసుకురావడంతో సుమారు 70 లక్షలు శ్రీవాణి నిధులతో ఆలయాన్ని సుదరంగా తీర్చి దిద్దడం జరిగిందన్నారు. అందుకు సహకరించిన టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డికి అదేవిధంగా టిటిడి ఈఓ ధర్మారెడ్డికి,ఎమ్మేల్యే భూమన కరుణాకర్ రెడ్డికి జేఇఓలు వీర బ్రహ్మం, సదాభార్గవికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఏ ఈ ఓ పార్థ సారథి, సూపర్డెంట్ భూమాపతి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాల్ దీక్షితులు రిత్వికులు పండితులు పాల్గొన్నారు

## కట్టంగూర్ అవిశ్వాస తీర్మానంలో ఉద్రిక్తత

**నకిరేకల్**

కట్టంగూర్ అవిశ్వాస తీర్మానం అంశంలో ఉద్రిక్తత నెలకొంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. నా పై దాడి చేసి నా భార్యను తీసుకెళ్లారని గ్రామపంచాయతీ భవనం ముందు ఉప సర్పంచ్ భర్త, మరియు కాంగ్రెస్ నాయకులు ధర్నాకు దిగారు. నల్గొండ జిల్లా కట్టంగూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ అంతటి శీను పై జరిగిన అవిశ్వాస తీర్మానంలో అంతటి శ్రీనును తొలగించి పంచాయితీ పాలకవర్గం అధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 14 వ వార్డు మెంబర్ చింతల రశ్మిని ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక అనంతరం గ్రామపంచాయతీ భవనం నుండి బయటికి వచ్చిన ఉపసర్పంచ్ అంతటి రశ్మిని బిఆర్ఎస్ నాయకులు కారులో తీసుకెళు ండగా కాంగ్రెస్ నాయకులతోపాటు ఉప సర్పంచ్ భర్త కొండల్ రెడ్డి అడ్డుపడ్డారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఒకరిపై ఒకరు బాహాబాహీ కి దిగారు. ఈ ఘర్షణలలో ఉప సర్పంచ్ భర్త చొక్కా చినిగిపోయింది. అయినా బిఆర్ఎస్ నాయకులు ఉపసర్పంచ్ ని కారులో ఎక్కించు కొని తీసుకెళ్లారు.బిఆర్ఎస్ నాయకుల తీరుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపసర్పంచ్ భర్త గ్రామపంచాయతీ భవనం ముందు ధర్నా నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకోవడానికె తన భార్యను తీసుకెళ్లారని జరిగిన విషయాన్ని అంతా ఎస్పీకి తెలియ జేసా మని వారు తెలిపారు.

## ఆనంద నిలయం వీడియో తీసిన వక్తిని గుర్తించిన టీటీడీ విజిలెన్స్ విభాగం

**తిరుమల**

తిరుమలలో అత్యాధునిక భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల ఖమ్మంకు చెందిన భక్తుడు శ్రీవారి ఆలయంలోకి మొబైల్ ఫోన్ తీసు కుని వెళ్లి ఆనంద నిలయమును వీడియో తీసి, సోషల్ మీడియాలో పెట్టడం జరిగిందన్నారు. ఆ వ్యక్తి మొబైల్ ఫోన్ ఆలయంలోకి తీసుకువెళ్లడం భద్రత సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే జరిగిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. ఇందుకు సంబంధించిన వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. టీటీడీ విజిలెన్స్ అధికారులు సీసీటీవీ ఫుటేజ్ చూసి భక్తుడు భద్రత సిబ్బందిని మోసం చేసి ఆలయంలోనికి మొబైల్ ఫోన్ తీసుకు వెళ్లినట్లు నిర్ధారించారన్నారు. అతనిని గుర్తించి తిరుపతికి తీసుకో స్తున్నాట్లు చెప్పారు. శ్రీవారి ఆల యంలో గంటకు 5,500 మందిని దర్శనానికి పంపించాలి. గురువారం క్షుణంగా తనిఖీ చేయడం వల్ల గంటకు 2,500 మందిని మాత్రమే దర్శనానికి పంపినట్లు చెప్పారు. దీన్ని అధిగమించేందుకు రాష్ట్ర ఇంటలిజెన్స్ విభాగం, కేంద్ర భద్రతాధికారులు తిరుమలకు వచ్చి నూతన భద్రత వ్యవస్థను రూపొంధించనున్నట్లు తెలిపారు. తిరుమలలో సిసి టీవీ వ్యవస్థ చాలా బాగుందని, వెనక్కి వెళ్లి ఆ అజ్ఞాత భక్తుని గుర్తించడం జరిగిందన్నారు.

# మంత్రి మల్లారెడ్డి అనౌన్స్ చేసిన 'అన్ స్టాపబుల్' రిలీజ్ డేట్ - జూన్ 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల




పిల్లా నువ్వు లేని జీవితం, ఈడోరకం, ఆడోరకం వంటి హాస్య ప్రధాన చిత్రాలతో రచయితగా తనదైన ముద్ర వేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందుతున్న హిలేరియస్ ఎంటర్ టైనర్ 'అన్ స్టాపబుల్'. 'అన్ లిమిటెడ్ ఫన్' అన్నది ఉపశీర్షిక. బిగ్ బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో నక్షత్ర, అక్సాఖాన్ హీరోయిన్లు. ఎ2 బి ఇండియా ప్రొడక్షన్ లో రజిత్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'అన్ స్టాపబుల్' టీజర్ , పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా అన్ స్టాపబుల్ థియేట్రికల్ రిలీజ్ డేట్ ఖరారైంది. మంత్రి మల్లారెడ్డి ఈ చిత్రం విడుదల తేదీని అనౌన్స్ చేశారు. జూన్ 9న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానుంది. సప్తగిరి, విజే సన్నీ తో పాటు సినిమా తారాగణం అంతా వున్న అనౌన్స్ మెంట్ పోస్టర్ ఈ చిత్రం హిలేరియస్ ఎంటర్ టైనర్ అని భరోసా ఇస్తోంది.

బ్లాక్ బస్టర్ ధమాకా కంపోజర్ భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. కో ప్రొడ్యూసర్లు షేక్ రఫీ, బిట్టు, రాము వురుగొండ వ్యవహరిస్తున్నారు. డీవోపీ గా వేణు మురళీధర్, ఎడిటర్ గా ఉద్ధవ్ పని చేస్తున్నారు.

తారాగణం: విజె సన్నీ, సప్తగిరి, నక్షత్ర, అక్సాఖాన్, బిత్తిరి సత్తి ,షకలక శంకర్, పృథ్వీ, డిజే టిల్లు మురళి, సూపర్ విమెన్ లిరీషా, రాజా రవీంద్ర, పోసాని కృష్ణ మురళి, చమ్మక్ చంద్ర, విరాజ్ ముత్తంశెట్టి, గీతా సింగ్, రోహిణి, రూప లక్ష్మి, మణి చందన, విక్రమ్ ఆదిత్య, రఘుబాబు, ఆనంద్ చక్రపాణి, గబ్బర్ సింగ్ బ్యాచ్

# 'చక్రవ్యూహం' టీజర్ విడుదల



విలక్షణ పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు అజయ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం "చక్రవ్యూహం' -ది ట్రాప్ అనేది ఉపశీర్షిక..చెట్కూరి మధుసూధన్ దర్శకత్వంలో సహస్ర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత శ్రీమతి. సావిత్రి నిర్మిస్తున్న ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని జూన్ 2 విడుదలకు సిద్దమైన సందర్భంగా చిత్ర టీజర్ ను గ్రాండ్ గా విడుదల చేశారు.ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు మధు సుధన్ మాట్లాడుతూ.. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ గా తెరకెక్కిన మా "చక్రవ్యూహం" చిత్ర ఫస్ట్ లుక్‌ని విడుదల చేసిన స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ గారికి ధన్యవాదాలు. ఆయన విడుదల చేసిన ఫస్ట్ లుక్ కు ప్రేక్షకులనుండి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.ఇందులో నటించిన నటీనటులు, టెక్నిషియన్స్ అందరూ ఫుల్ సపోర్ట్ చేయడంతో సినిమా చాలా బాగా వచ్చింది. విరూపాక్ష సినిమాలో తన విలక్షణమైన నటనతో అందరిని ఆకట్టుకున్న అజయ్ ఈ సినిమాలో పవర్ ఫుల్ పోలీస్ రోల్ లో కనిపించనున్నారు. 1:05 నిడివి ఉన్న ఈ టీజర్ మొదటినుండి చివరివరకు ఆసక్తికరంగా ఉంది. అద్భుతమైన విజువల్స్ తో అదిరిపోయే బాక్గ్రౌండ్ స్కోర్ తో ఈ టీజర్ ఆకట్టుకుంటుంది.మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ "చక్రవ్యూహం" చిత్రాన్ని జూన్ 2 గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు చిత్ర బృందం.

తారాగణం: అజయ్, జ్ఞానేశ్వరి, వివేక్ త్రివేది, ఊర్వశి పరదేశి, ప్రజ్ఞా నయన్, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ప్రియ, శ్రీకాంత్ అయ్యంగార్, కిరీటి, రాజ్ తిరందాసు, రవితేజ, మోహన్.

# నేను స్టూడెంట్ సార్!' జూన్ 2న విడుదల

'స్వాతిముత్యం' సినిమా తో సక్సెస్ ఫుల్ గా అరంగేట్రం చేసిన యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ 'నేను స్టూడెంట్ సార్ థ్రిల్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. ఈ చిత్రానికి రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహించగా, ఎస్వీ 2 ఎంటర్ టైన్ మెంట్ పై 'నాంది' సతీష్ వర్మ నిర్మించారు. యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ సినిమా టీజర్ పై మంచి అంచనాలు నెలకొల్పగా, ఫస్ట్ సింగిల్ కి కూడా మంచి ఆదరణ లభించింది. ఇదిలా ఉంటే, ఈ చిత్రం కొత్త విడుదల తేదీకి సంబంధించిన అప్‌డేట్ తో వచ్చారు మేకర్స్. 'నేను స్టూడెంట్ సార్!" జూన్ 2న థియేట్రికల్ రిలీజ్ అవుతుంది. జూన్ రెండవ వారం తర్వాత విద్యాసంస్థలకు వేసవి సెలవులు ముగుస్తాయి కాబట్టి ఇది అనువైన డేట్.గణేష్, అవంతిక దస్సాని సహా ప్రముఖ తారాగణం ఉన్న పోస్టర్ ద్వారా మేకర్స్ అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్ ఎంతో దూరంలో లేదు కాబట్టి ప్రమోషన్స్ జోరు పెంచనున్నారు.

సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కృష్ణ చైతన్య కథ అందించిన ఈ చిత్రానికి మహతి స్వర సాగర్ సంగీతం అందించారు. అనిత్ మాదాడి కెమెరామెన్ గా పని చేస్తుండగా, చోటా కె ప్రసాద్ ఎడిటర్, కళ్యాణ్ చక్రవర్తి డైలాగ్స్ అందిస్తున్నారు.

నటీనటులు: బెల్లంకొండ గణేష్, అవంతిక దస్సాని, సముద్రఖని, సునీల్, శ్రీకాంత్



# సూపర్ హీరో కాన్సెప్ట్ తో వస్తోన్న ఏ మాస్టర్ పీస్ మూవీ ఫస్ట్ లుక్ రిలీజ్

తెలుగులో సూపర్ హీరో తరహా చిత్రాలు తక్కువే. కానీ సరిగ్గా హ్యాండిల్ చేస్తే ఖచ్చితంగా ప్రేక్షకులు ఆదరిస్తారని ఆ చిత్రాలూ ప్రూవ్ చేశాయి. త్వరలోనే తెలుగులో మరో సూపర్ హీరో సినిమా రాబోతోంది. ఈ సినిమాకు " ఏ మాస్టర్ పీస్" అనే టైటిల్ ఫిక్స్ చేశారు. 'శుక్ర', 'మాట రాని మౌనమిది' అంటూ బ్యాక్ టు బ్యాక్ కమర్షియల్ హిట్స్ తో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న సుకు పూర్వాజ్ డైరెక్షన్ లో సినిమా బండి బ్యానర్ పై శ్రీకాంత్ కంద్రాగుల ప్రతిష్టాత్మకం గా నిర్మిస్తున్న రెండవ చిత్రం ఇది. మొదటి చిత్రం సై ఫై ఇతివృత్తముగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇప్పుడు లేటెస్ట్ గా ఈ బ్యానర్ నుండి వచ్చే రెండవ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ ను విడుదల చేసింది మూవీ టీమ్.

" ఏ మాస్టర్ పీస్ " అనే టైటిల్ కు తగ్గట్టుగానే ఓ మాస్టర్ పీస్ లాంటి సూపర్ హీరో సినిమా రాబోతోందని ఈ పోస్టర్ చూడగానే అర్థం అవుతోంది. ఇప్పటి వరకూ హాలీవుడ్ లో వచ్చిన సూపర్ హీరోస్ కు ఏ మాత్రం తీసిపోని విధంగా ఉందీ లుక్. ఇప్పటి వరకూ విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకున్న అరవింద్ కృష్ణ సూపర్ హీరోగా నటిస్తోన్న ఈ మూవీ పోస్టర్ లోనే అనేక విశేషాలు కనిపిస్తున్నాయి. టైటిల్ లోని ఏ అక్షరం నిప్పులు చిమ్ముతూ వలయాకారంలో ఉంది. ఆ వలయంలోని శక్తి హీరోకూ ఉందనే అర్థం వచ్చేలా అతని కుడిచేతికి సైతం అదే కనిపిస్తోంది. అతని వెనక శివలింగంతో పాటు.. నెలవంక నుంచి పౌర్ణమి వరకూ చంద్రుడి పరిణామక్రమం కూడా ఉంది. పోస్టర్ లో ఎక్కువ ఆసక్తి కలిగిస్తోన్న అంశం కూడా ఇదే. సింపుల్ గా కనిపిస్తున్నా చాలా పవర్ ఫుల్ పాత్రనే డిజైన్ చేసినట్టున్నాడు దర్శకుడు. హాలీవుడ్ రేంజ్ కంటెంట్ తో వస్తున్నారని అర్థం అవుతోంది.

పెద్దలతో పాటు పిల్లలకు కూడా నచ్చేలా ఈ సూపర్ హీరో పాత్రను డిజైన్ చేశారు. హాలీవుడ్ రేంజ్ మేకింగ్, టేకింగ్ తో రాబోతోన్న

ఈ చిత్రంలో తారాగణం : అరవింద్ కృష్ణ అషు రెడ్డి స్నేహ గుప్తా



Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950